RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 02 శుక్రవారం 08 - 08 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

# బీసీ రేజర్వేషన్ల అమలుకు 3 మార్గాలున్నాయి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు 3 మార్గాలున్నాయన్న సీఎం రేవంత్ రెడ్డి
- బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లుగా వెల్లడి
- రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని సీఎం చెప్పారు
- 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలని అన్నారు
- విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో మాత్రమే ఏబీసీడీ వర్గీకరణ ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు
- ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పార్లమెంటులో రాజ్యసభ విపక్షనేత ఛాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భేటీ
- బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు



బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని చెప్పారు. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుందిని రేవంత్ స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించామన్న రేవంత్ రెడ్డి కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు 3 మార్గాలు : బీసీ రిజర్వేషన్ల అమలుకు తమ వద్ద 3 మార్గాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలని అన్నారు. జీవో ఇస్తే - మిగతా 2 లో

## బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది అందరి లెక్కలు సరిచేస్తాం

- రేవంత్ పాలన విచిత్రంగా ఉందన్న కేటీఆర్
- రాష్ట్రంలో భూముల విలువ పడిపోయిందని వ్యాఖ్య
- కేసీఆర్ అంటే రేవంత్ భయపడుతున్నారన్న రేవంత్
- రాష్ట్రంలో భూముల విలువలు పడిపోయాయని అన్నారు
- బీఆర్ఎస్ పాలనా సమయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు



రాబోయే రెండున్నరేళ్లలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని... అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలన విచిత్రంగా ఉందని... ఏం చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువలు - మిగతా 2 లో

## ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారు?

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల అంశం తీసివేయాలని సూచన

మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీవ్యతిరేకమన్న కిషన్ రెడ్డి

ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల అంశాన్ని తొలగిస్తే తాను తాను స్వయంగా రాష్ట్రపతి, ప్రధానిలతో తాను స్వయంగా మాట్లాడతానని వ్యాఖ్య



2 లో

## 'రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం'


- అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్
- ట్రంప్ టారిఫ్స్‌పై మోదీ పరోక్ష స్పందన
- భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా
- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ
- దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని
- భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది
- ఇప్పటి వరకు ఉన్న 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు



భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడుపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ తేల్చిచెప్పారు. తద్వారా అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. రైతుల సంక్షేమమే తమకు అత్యంత ప్రాధాన్యమని చెప్పారు. రైతులు, మత్స్యకారులు, పాడిరైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోమని తెలిపారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యక్తిగతంగా ఎంత మూల్యమైనా చెల్లించేందుకు తాను సిద్ధమేనని వ్యాఖ్యానించారు. భారత్ కూడా సిద్ధమేనని తెలిపారు. ఈ మేరకు దివంగత - మిగతా 2 లో


## త్వరలో భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్!

- ట్రంప్ టారిఫ్‌ల వేళ భారత పర్యటనకు పుతిన్
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వెల్లడించారు
- 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండయాత్ర అనంతరంభారత్‌కు రావడం ఇదే మొదటిసారి
- మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం జరగనుంది



రష్యా అధ్యక్షుడు వ్లాదమిర్ పుతిన్ భారత్ పర్యటన ఖరారైనట్లు సమాచారం. త్వరలో ఆయన భారత్ పర్యటన జరగనుందని తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వెల్లడించారు. పుతిన్ పర్యటన తేదీలు ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న డోభాల్, రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగుతో - మిగతా 2 లో

## ఓటర్ల జాబితాను ఎందుకు చూపించట్లేదు?




2 లో

ఈసీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత అసెంబ్లీ ఎలక్షన్‌లో ఓట్ల చౌర్యం జరిగిందనే అనుమానం నిజమైందని వ్యాఖ్య

కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలోని 6.5లక్షల ఓట్లలో దాదాపు లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఆరోపించారు

డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు అడ్రస్ ఉన్న ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని చెప్పారు

## ఆ రూట్‌లో ఫ్రీబస్ లేనట్టే

ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఫ్రీబస్ పథకాన్ని ప్రవేశపెట్టబోతుంది

ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో ఫ్రీబస్ కల్పించనున్నారు

రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడి వరకు అయినా ఆర్డినరీ మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచితం

తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు


ఉచిత బస్సు సౌకర్యం ఘాట్ రోడ్డులో రాకపోకలు కొనసాగించే బస్సుల్లో ఉండదని స్పష్టం




2 లో

# నేతన్నలకు గుడ్‌న్యూస్ ఏటా రూ.25 వేలు

- కొత్త పథకం ప్రకటించిన సీఎం
- చేనేతలకు ఏటా నేతన్న భరోసా కింద రూ.25 వేలు ప్రకటించిన సీఎం చంద్రబాబు
- చేనేతలకు ఇప్పుడున్న సబ్సిడీలు కొనసాగిస్తూనే నేతన్న భరోసా
- ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా కొత్త పథకాన్ని సీఎం ప్రకటించారు
- ఇప్పుడున్న సబ్సిడీలు కొనసాగిస్తూనే నేతన్న భరోసా అమలు
- చేనేతల ఆదాయం రెట్టింపు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించిన మంత్రి నారా లోకేశ్
- చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం



చేనేతలకు ఏటా రూ .25,000 నేతన్న భరోసా పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా కొత్త పథకాన్ని సీఎం ప్రకటించారు. చేనేతలకు ఇప్పుడున్న సబ్సిడీలు కొనసాగిస్తూనే నేతన్న భరోసా అమలు చేయనున్నారు. చేనేతల జీవన ప్రమాణాలు పెంచటంతో పాటు వారి యంత్రాలన్నీ ఆధునికీకరిస్తామని వెల్లడించారు. చేనేతల ఆదాయం రెట్టింపు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

**నేతన్నలకు కొత్త పథకం - ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ప్రకటించిన సీఎం**

చేనేతలకు ఆదాయం పెంపుపై ఆలోచన చేస్తూ వచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. చేనేత వైభవానికి పుట్టినిల్లు తెలుగునేల అని, ఆంధ్ర రాష్ట్రానికి చేనేత ఓ సంపద అని అభివర్ణించారు. చేనేతలకు తెలుగుదేశంతో అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఈ నెల నుంచే మగ్గాలకు 200 యూనిట్లకు, 500 యూనిట్లు మరమగ్గాలకు ఉచితంగా ఇస్తామన్నారు. దీనికి రూ.189.62 కోట్ల ఖర్చును సర్కారు భరించనుంది. త్రిఫ్ట్ పథకానికి 5 కోట్లు నిధులు మంజూరు - మిగతా 2 లో

## "కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, ఇక్కడి గల్లీలో మీ సేవకుడిగా నేను"

- రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- బ్రాహ్మణి కట్టిన చీర చూసి 90 మంది కొన్నారు.. ఇదే చేనేత గొప్పతనం!
- మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి లోకేశ్
- చేనేతల ఆదాయం 30 శాతం పెంచేలా చర్యలు తీసుకున్నామనివెల్లడి
- మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తోందన్న లోకేశ్




"నా భార్య బ్రాహ్మణి కట్టుకున్న చేనేత చీర బాగుందని, అది ఎక్కడ కొన్నారని ఆరా తీసి మరీ ఒకే దుకాణంలో 90 మంది కొనుగోలు చేశారు. ఇదే చేనేత కళకు ఉన్న ఆదరణ, దానికున్న శక్తికి నిదర్శనం" అని రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం ఒక్క చీర ఇంతమందిని ఆకర్షించిందంటే, మంగళగిరి వస్త్రాలకు సరైన ప్రచారం కల్పిస్తే ప్రపంచ మార్కెట్‌ను శాసించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మంగళగిరిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో - మిగతా 2 లో

# సంపాదకీయం


## ప్రశ్నార్థకమవుతున్న ఈసీ విశ్వసనీయత

‘భారతదేశంలో ఎన్నికల కమిషన్ (ఈసీ) చచ్చిపోయింది..’ అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో 1.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని తమ దర్యాప్తులో తేలిందని, ఈ విషయాన్ని సాక్ష్యాధారాలతో సహా త్వరలో నిరూపిస్తామని ఆయన ప్రకటించారు. అనేక విషయాల్లో రాహుల్‌గాంధీ అడపాదడపా చేసే ఆరోపణలు సంచలనాత్మకంగా ఉంటున్నాయి. అవి, కొన్నిసార్లు న్యాయస్థానం విమర్శలకు గురైనప్పటికీ ఎన్నికల కమిషన్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే సమయంలో బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) జరుగుతున్న తీరుపై కొద్ది రోజులుగా పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించిపోయాయి. ఎన్నికల కమిషన్ పనితీరుపై పార్లమెంట్‌లో చర్చించడం సంప్రదాయాలకు విరుద్ధమని, గతంలో బలరాం జాఖడ్ స్పీకర్‌గా ఉన్నప్పుడు ఈ మేరకు రూలింగ్ ఇచ్చారని ఉభయ సభల అధిపతులు వాదిస్తున్నారు. అయినప్పటికీ బిహార్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్‌ను ప్రతిపక్షాలు అంత సులభంగా వదిలిపెట్టే అవకాశాలు కనిపించడం లేదు.సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కూడా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కేసుపై విచారణలో ఎస్ఐఆర్ జరుగుతున్న తీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఎన్నికల గుర్తింపు కార్డు మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఎన్నికల కమిషన్ ఓటర్ల పౌరసత్వంపై దృష్టి కేంద్రీకరించడం, కొత్త ఓటర్లను చేర్చుకోవడం కాకుండా ఉన్న ఓటర్లను జాబితా నుంచి తొలగించడంపై సుప్రీంకోర్టు సందేహాలు వ్యక్తం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఎన్నికల జాబితాలో నమోదు చేసుకోవాలంటే ఒక వ్యక్తికి భారతీయ పౌరసత్వం ఉండాలని, కేవలం భారతీయ పౌరులనే ఓటర్లుగా చేర్చుకోవడం తమ బాధ్యత అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఓటర్లుగా నమోదు కావాలంటే 11 డాక్యుమెంట్లు సమర్పించాలని, 1987 నుంచి 2004 మధ్య పుట్టినవారు తమ తల్లిదండ్రుల్లో ఒకరి డాక్యుమెంట్‌ను, 2004 తర్వాత పుట్టినవారు తల్లి, తండ్రి ఇరువురి డాక్యుమెంట్లనూ సమర్పించాలని చెబుతోంది. కేంద్రం జారీ చేసిన ఆధార్, తాము జారీ చేసిన ఎన్నికల గుర్తింపు కార్డులను కూడా ఈసీ పరిగణనలోకి తీసుకోవడం లేదు.పౌరసత్వం ఆధారంగా ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం పేరుతో ఎన్నికల కమిషన్ అధికార పార్టీని గెలిపించేందుకు ప్రయత్నిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. పౌరసత్వ సర్టిఫికెట్ జారీ చేయడం ఎన్నికల కమిషన్ పని కాదని, ఎన్నికలను పర్యవేక్షించే, నిర్వహించే రాజ్యాంగ బాధ్యత మాత్రమే కమిషన్‌కు ఉన్నదని మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా కూడా వాదిస్తున్నారు. నిజానికి 2025లో ఓటర్ల జాబితా ప్రకటించేందుకు ముందే ఓటర్ల జాబితా సమగ్ర సవరణ చేసి ఉంటే ఎన్నికల కమిషన్ ఇంత వివాదంలో ఇరుక్కునేది కాదు. బిహార్‌లో ఎన్నికలు సరిగ్గా రెండు మూడు నెలల్లో జరుగుతాయనగా ఆగమేఘాలపై కేవలం నెలలోపు ఈ సవరణ చేసేందుకు పూనుకోవడమే కమిషన్ నిజాయితీని శంకించేలా చేస్తోంది. ఒక రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ దేశంలో చాలా కాలంగా వివాదంలో ఉంటూనే వస్తోంది. 1990లో టీఎన్ శేషన్ ప్రధాన ఎన్నికల కమిషనర్ అయిన తర్వాత ఎన్నికల వ్యవస్థలో ఎన్నో కీలక మార్పులు తీసుకువచ్చారు. డబ్బు, మద్యం పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టడం, గోడలపై రాతల్ని రాయడంతో పాటు ఎన్నికల ప్రసంగాల్లో మతాన్ని ఉపయోగించడాన్ని కట్టుదిట్టంగా అరికట్టారు. ఓటర్ల ఐడీ కార్డులను, ప్రవర్తనా నియామావళిని ప్రవేశపెట్టారు. ఎన్నికల ఖర్చులపై పరిమితిని విధించారు. ఎన్నికలకు ఎన్ని వాహనాలు ఉపయోగించారో కూడా అభ్యర్థులు లెక్క చెప్పాల్సి వచ్చేది. రిటర్నింగ్ అధికారులు ఈ వాహనాల మీటర్లను చెక్ చేసి ఎన్నికల ఖర్చులపై రోజువారీ లెక్కలతో సరిపోల్చేవారు. ఎన్నికల ముందు యూపీతో పాటు అనేక రాష్ట్రాల్లో 3లక్షల మందికి పైగా రౌడీషీటర్లని ముందస్తు అరెస్టులు చేయించిన శేషన్ ఒక దశలో ఓటర్లను ప్రలోభపెట్టినందుకు ఇద్దరు కేంద్రమంత్రులను తొలగించాల్సిందిగా ప్రధానమంత్రికే తాఖీదు పంపారు. శేషన్ హయాంలో పోలింగ్ బూత్‌ల స్వాధీనం, ఎన్నికల సంబంధిత దాడులు, దొమ్మీలు, హత్యలు 90 శాతం పైగా తగ్గిపోయాయి. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్న విషయంపై ఆయనే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నారు. ‘ఇప్పటి వరకూ రాజకీయ నాయకులు చాలా చెత్తపనులన్నీ చేశారు. నేను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉన్నంతకాలం ఎన్నికలు ఎలా నిర్వహించాలో నేనే నిర్ణయిస్తాను..’ అని శేషన్ ప్రకటించారు. ‘ఈ శేషన్ ఘటోత్కచుడిలా ఉన్నాడే..’ అని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కూడా ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల వ్యవస్థకు విశ్వసనీయత సాధించినందుకు ఆయనకు రామన్ మెగసెసే అవార్డు లభించింది. కాని శేషన్ అనంతరం మళ్లీ పరిస్థితులు క్రమంగా మొదటికి రావడం ప్రారంభమైంది. యూపీఏ ప్రభుత్వ హయాంలోనూ నవీన్ చావ్లా వంటి అస్మదీయులను కమిషనర్లుగా నియమించారు. శేషన్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, కట్టుదిట్టంగా అమలు చేసిన నిబంధనలన్నీ ఇప్పుడు నీరుకారినట్లు అనిపిస్తున్నాయి. అన్ని వ్యవస్థల మాదిరే ఎన్నికల కమిషన్ విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. డబ్బు, మద్యం, రెచ్చగొట్టే ఉపన్యాసాలతో పాటు అనేక అవలక్షణాలు ఎన్నో మళ్లీ ప్రవేశించాయి. అధికారంలో ఉన్న రాజకీయనాయకుల ఆగడాలపై శీతకన్ను వేసే పరిస్థితి స్పష్టంగా కనపడుతోంది.గత కొన్నేళ్లుగా ఎన్నికల కమిషన్‌పై రకరకాల ఆరోపణలు వస్తున్నాయి. పోలైన ఓట్ల శాతాన్ని ప్రకటించడంలో విపరీతమైన ఆలస్యం చేయడం, అంచనాలను అధిగమించి అత్యధిక ఓట్లు పోలయ్యాయని ప్రకటించడం, లెక్కపెట్టిన ఓట్లు, పోలైన ఓట్లకు పొంతన లేకపోవడం, ఓటర్ల జాబితాలో పేర్లు మాయం కావడం లాంటి అనేక ఆరోపణలు వచ్చాయి. 2014 నుంచీ ఇప్పటి వరకూ ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అంతర్గత కారణాల వల్ల కమిషన్‌కు రాజీనామా చేసి వెళ్లడం కూడా కొట్టిపారేయదగిన విషయం కాదు.

## త్వరలో భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్!

**మొదటిపేజీ తరువాయి** – సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు.అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్ల నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించారు. తొలుత 25 శాతం టారిఫ్స్ విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. ఈ నేపథ్యంలో పుతిన్ భారత్‌కు వస్తున్నట్లు ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండయాత్ర అనంతరం ఆయన భారత్‌కు రావడం ఇదే మొదటిసారి అవుతుంది.కాగా, గత ఏడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండు సార్లు కలుసుకున్నారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ మాస్కోకు వెళ్లారు. ఆ సందర్భంలో ఆయన ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్ అందుకున్నారు. అక్టోబరులో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి ఇద్దరూ సమావేశమయ్యారు.మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య రాబోయే రోజుల్లో సమావేశం జరగనుందని క్రెమ్లిన్ గురువారం తెలిపింది. ఇరు దేశాలు దీనిని ఏర్పాటు చేయడంపై పనిచేస్తున్నాయని పేర్కొంది. సమావేశానికి వేదికపై ఒప్పందం కుదిరిందని తెలిపింది. ఆ వివరాలను తర్వాత ప్రకటిస్తామని పుతిన్ విదేశాంగ సలహాదారు యూరి ఉషాకోవ్ల తెలిపారు.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పుతిన్‌తో సమావేశం జరగడం ఇదే తొలిసారి అవుతుంది. అదే సమయంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్ల నుంచి జరుగుతోంది. దాన్ని ఆపుతానని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. ఎన్నో పావులు కూడా కదిపారు. కానీ పుతిన్ పట్టించుకోవడం లేదు. ఆ కోపాన్ని రష్యాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన భారత్‌పై సుంకాల పేరుతో చూపిస్తున్నారు!.

## ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారు?



**మొదటిపేజీ తరువాయి** – మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తీసివేస్తే... తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల అంశాన్ని తొలగిస్తే, తాను స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలతో మాట్లాడతానని కిషన్ రెడ్డి చెప్పారు. బీసీ రిజర్వేషన్లతో ముస్లింలను ఎలా ముడిపెడతారని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించుకోవాలని సూచించారు. అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి వారు బీసీలు ఎలా అవుతారని ప్రశ్నించారు.

# నేతన్నలకు గుడ్‌న్యూస్ ఏటా రూ.25 వేలు

**మొదటిపేజీ తరువాయి** – చేసారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపు కల్పించారు.చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం: గుంటూరు జిల్లా మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చేనేతలకు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జీఎస్టీని 5 శాతం తగ్గించటం వల్ల 15 కోట్లు ఖర్చు అవుతుందని వెల్లడించారు. ప్రముఖ డిజైనర్లను సంప్రదించి వారితో చేనేతలకు మరింత అధునాతన పద్ధతిలో వస్త్రాలను తయారు చేయిస్తామన్నారు. ప్రపంచం అంతా చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో క్లస్టర్?లను ఏర్పాటు చేస్తామని దీనివల్ల వెంకటగిరి, మంగళగిరి, కాళహస్తి, ఉప్పాడల్లో 1374 మందికి పని కలుగుతుందని అన్నారు.మరిన్ని కొత్త పథకాలు: అమరావతిలో హ్యాండ్ లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. ఆదరణ-3తో మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తామని వ్యాఖ్యానించారు. మంగళగిరిలో ఇప్పటి వరకు టీడీపీ గెలిచింది ఒక్కసారి మాత్రమేనని లోకేశ్?కు వద్దని వారించినా, ఓడిన చోటనే గెలవాలని నిర్ణయించుకుని వచ్చి ఘన విజయం సాధించారని గుర్తు చేసారు. 5,000 ఓట్ల తేడాతో ఓడిపోయిన లోకేశ్? 90,000తో గెలవడం ఆనందంగా ఉందని తెలిపారు. 3,000 కుటుంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించిన ఘనత లోకేశ్? దని అన్నారు. మంగళగిరిని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని లోకేశ్ నిర్ణయించారని వెల్లడించారు. స్వర్ణకారుల కార్పొరేషన్ పెట్టి ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేశారని అన్నారు.ప్రతిపక్షంలో ఉండగానే చేనేతల్ని ఆదుకుంటూ వచ్చా: మంగళగిరిలో చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? అన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చానన్నారు. ప్రతిపక్షంలో ఉండగానే చేనేతల్ని సొంత నిధులతో అన్ని విధాలా ఆదుకుంటూ వచ్చానని వెల్లడించారు. చేనేతల ఆదాయం 30 శాతం పెరిగేలా అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.చేనేతల్ని ఆదుకుంటూనే స్వర్ణకారులకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అతిథులు ఎవరిని కలిసినా మంగళగిరి వస్త్రాన్ని బహుమతిగా ఇచ్చే ఆనవాయితి పెట్టుకున్నానని అన్నారు. రాష్ట్రమంతటా డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తుంటే, మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని వ్యాఖ్యానించారు. ప్రతీ ప్రజాసమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నానని, ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. చేనేతల అభ్యున్నతి కోసం పోరాడిన ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని లోకేశ్ కోరారు.అంతకుముందు చేనేత ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు సందర్శించారు. రాష్ట్రంలో వివిధ చేనేత క్లస్టర్లలో ఉత్పత్తి అయిన ప్రొడక్ట్స్‌ను పరిశీలన చేశారు. క్లస్టర్లలో ఎంతమంది డిజైనర్లను నియమించారని అధికారులను అడిగిన తెలుసుకున్నారు. 10 క్లస్టర్లలో 10 మంది డిజైనర్లను నియమించామని అధికారులు తెలిపారు. ఈ ఉత్పత్తులకు ఏమేర డిమాండ్ ఉందని సీఎం అడిగారు. చేనేత ఉత్పత్తులపై సెలబ్రిటీలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారని డిజైనర్లు వెల్లడించారు. ఒక్క సెలబ్రిటీలకే కాకుండా సామాన్యులకు కూడా చేనేత ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. చేనేత ఉత్పత్తు లన్నింటినీ ఇంటిగ్రేట్ చేసి తనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

## బీసీ రేజర్వేషన్ల అమలుకు 3 మార్గాలున్నాయి

**మొదటిపేజీ తరువాయి** – ఎవరైనా న్యాయస్థానానికి వెళ్తే స్టే వస్తుందని, జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదని ఆయన వివరించారు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గమని రేవంత్ చెప్పారు. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయన్నారు. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయని వివరించారు. మూడవ మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వడమని రేవంత్ అన్నారు. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తామని ఆయన వెల్లడించారు.విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో మాత్రమే ఏబీసీడీ వర్గీకరణ ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ లేదని వెల్లడించారు. బీసీలందరికీ కలిపి 42 శాతం రిజర్వేషన్లు చేశామన్న ఆయన ఒక వర్గానికి ప్రత్యేకంగా రిజర్వేషన్లు లేవని వివరించారు. కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముందుగా చట్టం చదవాలి అని హితవు పలికారు. రాజకీయంగా ఓబీసీ రిజర్వేషన్లలో వర్గీకరణ లేదని ఆయన తెలిపారు. బీసీ-ఈ వర్గానికి ఇప్పటికే 4శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్న రేవంత్ రెడ్డి కొత్తగా 10 శాతం రిజర్వేషన్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు.ఏఐసీసీ అధ్యక్షుడితో సీఎం రేవంత్ భేటీ : ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పార్లమెంటులో రాజ్యసభ విపక్షనేత ఛాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు.

**వారి కుట్రలు సాగనివ్వం** : బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామని వివరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని పొన్నం ప్రభాకర్? తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బీసీలు ఆ పార్టీని తిరస్కరించారని పొన్నం చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## ‘రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం’

**మొదటిపేజీ తరువాయి** – వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించిన ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ట్రంప్‌కు కౌంటర్ ఇచ్చారు. అయితే అంతకుముందు ప్రకటించిన పాత 25 శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్తగా విధించిన అదనపు 25 శాత సుంకాలు ఈ నెల 27వ తేదీన నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై భారీగా ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడినుంది.అయితే మన దేశం నుంచి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అగ్రరాజ్యం ఎప్పటి నుంచో భారత్‌కు డిమాండ్ చేస్తోంది. అలా చేస్తే దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఇప్పటికే ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటోంది. రాజకీయంగా కూడా అది సున్నితమైన అంశమనే చెప్పాలి. అదే సమయంలో ఇప్పటికే రెండు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. కానీ ఇప్పటికీ ఏకాభిప్రాయం రాలేదు. ఇప్పుడు వాటిపై ట్రంప్? సుంకాలను విధించారు. త్వరలో మరిన్ని సుంకాలను విధించనున్నట్లు మరో బాంబ్ పేల్చారు.దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు.“రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను.రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది” అని ఆయన తేల్చిచెప్పారు.అమెరికా చర్యపై భారత విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం “అన్యాయమైన, అహేతుకమైన చర్య” అని పేర్కొంది.దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసిం ది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

## ఓటర్ల జాబితాను ఎందుకు చూపించట్లేదు?

**మొదటిపేజీ తరువాయి** –

ఎన్నికల సంఘంపై మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత అసెంబ్లీ ఎలక్షన్‌లో ఓట్ల చౌర్యం జరిగిందనే అనుమానం నిజమైందని అన్నారు. యంత్రాలు తనిఖీ చేసే ఓటర్ లిస్ట్ తమకు ఇవ్వలేదని, దొంగ ఓట్ల కోసం బీజేపీతో ఈసీ కలిసిపోయిందని ఆరోపించారు. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలోని 6.5లక్షల ఓట్లలో దాదాపు లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఆరోపించారు. డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు అడ్రస్ ఉన్న ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని చెప్పారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా అధికారంలో ఉన్న పార్టీతో కలిసి ఈసీ భారీ మోసానికి తెరదించిందని విమర్శించారు. దేశంలో కొంతకాలంగా ఎగ్జిట్‌పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వెలువడటంపై అనుమానం వ్యక్తం చేశారు. హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని తెలిపారు.“ఏ పార్టీకైనా ప్రభుత్వ వ్యతిరేకత తప్పదు. కానీ కొన్ని కారణాల వల్ల ఒక్క బీజేపీకి మాత్రం ఆ సూత్రం వర్తించటంలేదు. రెండోది ఎగ్జిట్‌పోల్స్, ఒపీనియన్ పోల్స్ ఒకరకంగా ఉంటే హరియాణా, మధ్యప్రదేశ్ ఎన్నికలు మీరు చూశారుగా ఆకస్మాత్తుగా ఫలితాలు భిన్నంగా వచ్చాయి. అంతేకాదు భారీ ఆధిక్యంతో విజయం దక్కింది. మూడోది ప్రభుత్వ వ్యతిరేకత లేకపోవటానికి, ఫలితాలు మారటానికి వారు చెప్పిన కారణాలు అనేకం. లాడ్లీ బెహనా, పుల్వామా, ఇప్పుడు సిందూర్. వాస్తవం ఏమంటే ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారు. ఈవీఎంలు లేనప్పుడు దేశమంతా ఒకేరోజు ఓటువేసేది. ఇప్పటి రోజుల్లో యూపీలో వేర్వేరుగా ఓటింగ్ జరుగుతుంది. బిహార్‌లో మరొక రోజు జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ నెలలపాటు సాగుతుంది. అది మాకు అనుమానం కలిగిస్తోంది. ఆకస్మాత్తుగా కర్ణాటక, హరియాణా ఎన్నికల తేదీలు మార్చారు. ప్రజలతోపాటు మాకు కూడా అనుమానం వచ్చింది. మా అనుమానం నిజమైంది. మహారాష్ట్ర ఎన్నికలకు ముందు రాష్ట్రాలవారీగా అనుమానాలకు కారణాలు చెప్పలేకపోయాం.”మహారాష్ట్రలో 5నెలల్లో 40లక్షల మంది ఓటర్లు నమోదు కావటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాహుల్ అనుమానం వ్యక్తం చేశారు. ఇది ఐదేళ్లలో నమోదైన ఓటర్ల కంటే ఎక్కువన్నారు. మహారాష్ట్రలో సాయంత్రం 5తర్వాత భారీగా పోలింగ్ నమోదైనట్లు ఆయన చెప్పారు. సీసీ ఫుటేజీ అడిగితే ఎన్నికల సంఘం ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల వ్యవధిలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారని, ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీ ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందన్నారు. సీసీటీవీ ఫుటేజీ, ఓటర్స్? లిస్ట్ ఈ మోసానికి సాక్ష్యాలని, కానీ ఎన్నికల సంఘం వీటిని నాశనం చేసేందుకు చూస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా దేశసంపద దానిని ఎందుకు చూపించట్లేదని, దాన్ని విశ్లేషించే హక్కు తమకు ఉందని రాహుల్‌గాంధీ తెలిపారు. 2024లో అధికారంలోకి వచ్చేందుకు ప్రధానికి 25 సీట్లు అవసరం కాగా, బీజేపీ 25 సీట్లలో 33వేల ఓట్ల కంటే తక్కువ మెజారిటీతో గెలిచారని పేర్కొన్నారు.

## “కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇక్కడి గల్లీలో మీ సేవకుడిగా నేను”


**మొదటిపేజీ తరువాయి** – మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత కళాకారుల నైపుణ్యానికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. తాను ఎవరినైనా కలిసినప్పుడు బహుమతిగా ఇవ్వాల్సి వస్తే, మంగళగిరి చేనేత వస్త్రాలనే అందిస్తానని, తద్వారా వాటి ఖ్యాతిని మరింత పెంచుతానని హామీ ఇచ్చారు.

**నేతన్నలు నా కుటుంబ సభ్యులు..**

“చేనేత కార్మికులు నాకు ఓటు వేసిన ప్రజలు మాత్రమే కాదు, నా కుటుంబ సభ్యులు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలను కళ్లారా చూశాను. అందుకే వారికి ఇచ్చిన మాట ప్రకారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి ఆదాయం 30 శాతం పెరిగేలా చర్యలు తీసుకున్నాం” అని లోకేశ్ గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సొంత నిధులతో వారిని ఆదుకున్నానని, ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి వారి బాగోగులు చూడటం తన బాధ్యత అని స్పష్టం చేశారు. వారు తన దృష్టిలో కార్మికులు కాదని, కళాకారులు అని అభివర్ణించారు.

**ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్ సర్కార్** : ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. “కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇక్కడి గల్లీలో మీ సేవకుడిగా నేను.. ముగ్గురం కలిసి మంగళగిరి రూపురేఖలు మారుస్తాం” అని భరోసా ఇచ్చారు. చేనేతలతో పాటు నియోజకవర్గంలోని స్వర్ణకారులను కూడా అన్ని విధాలా ఆదుకుంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యోధుడు స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

## బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుంది అందరి లెక్కలు సరిచేస్తాం



**మొదటిపేజీ తరువాయి** – పడిపోయాయని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనా సమయంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఐఏఎస్ అధికారులు రాజకీయాలు మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలో రేవంత్ ప్రభుత్వం విఫలమయిందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధును ప్రభుత్వం నిలిపివేస్తుందని చెప్పారు. కేసీఆర్ అంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని... అందుకే ఢిల్లీలో కూడా కేసీఆర్ నే విమర్శిస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన మంచి పనులను తమ పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెప్పలేకపోయారని... అందుకే ఓడిపోయామని చెప్పారు. కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.c

## ఆ రూట్‌లో ఫ్రీబస్ లేనట్టే




**మొదటిపేజీ తరువాయి** – ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఫ్రీబస్ పథకాన్ని ప్రవేశపెట్టబోతున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో ఫ్రీబస్ కల్పించనున్నారు. అయితే ఫ్రీబస్ ప్రయాణం అంటే రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడివరకు అయినా ఆర్డినరీ మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచితమే అనుకుంటారు. నిజానికి అది నిజమే కానీ..ఇక్కడే ప్రభుత్వం ఓ ట్విస్ట్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒకచోట మాత్రం ఫ్రీబస్ ఉండదని ప్రకటించింది.ఈ మేరకు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో డిపో మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో జరిగిన సమయంలో తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని చెప్పారు. అంతే కాకుండా ఉచిత బస్సు సౌకర్యం ఘాట్ రోడ్డులో రాకపోకలు కొనసాగించే బస్సుల్లో ఉండదని స్పష్టం చేశారు. భద్రతా కారణాల దృశ్య ఆయా రూట్లతో ఉచిత బస్సు పథకాన్ని వర్తింపజేయడం లేదని అన్నారు.

## పార్లమెంట్ భవనాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్....



**వేములవాడ,ఆగష్టు 07 (తెలంగాణ సేన) :** ఢిల్లీలో ఉన్న దేశ అత్యున్నతమైనటువంటి పార్లమెంట్ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గురువారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో నిన్న చేపట్టిన జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఆది శ్రీనివాస్ నేడు తిరుగు ప్రయాణంలో పార్లమెంట్ భవనాన్ని సందర్శించినట్లు సమాచారం. పార్లమెంట్ భవనం చరిత్ర,దాని యొక్క విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మహిళ పట్ల ఫోన్ లో అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్ కి తరలింపు

- మహిళలను ప్రత్యక్షంగా గాని, ఫోన్ ద్వారా గాని, సోషల్ మీడియా ద్వారా గానీ వేధిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు...

- వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య




**వేములవాడ రూరల్,ఆగష్టు 07 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల ఫోన్ లో అసభ్యకరంగా మాట్లాడటం, వేధించటం వంటి చర్యల కారణం గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన మహిళలను శారీరకంగా మానసికంగా హింసించిన, ఫోన్ ద్వారా గాని,సోషల్ మీడియా ద్వారా గాని మహిళలను వేధించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని మహిళలు వారి పై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి సంబందిత పోలీస్ స్టేషన్లో గాని,జిల్లా షీ టీమ్ కి గాని సంప్రదించాలని బాధిత మహిళ వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు.

## టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం....

- చిన్నబోనాల గ్రామంలో విస్తృత ప్రచారం




**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 07 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశానుసారం, పి.ఓ డాక్టర్ అనిత,వైద్యాధికారి డాక్టర్ అఫీజా మార్గదర్శకత్వంలో తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిన్నబోనాల గ్రామంలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీబీ పై అవగాహన కల్పించడంతో పాటు, నిర్ధారణ, చికిత్స, జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు సమాచారం అందించారు.టీబీ సూపర్వైజర్ జైత్యా, ఎంఎల్‌హెచ్‌పి ఆరీఫ్, ఏఎన్ఎం గంగాదేవి,సంతోషి తదితర వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## న్యూఢిల్లీలో రాఖీ వేడుకలు

కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క



**న్యూఢిల్లీ తెలంగాణ సేన :** కొత్తగూడ & గంగారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు రాఖీ కట్టిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. ఆనవాయితీగా వస్తున్న తెలుగు సాంప్రదాయ ప్రకారం రాఖీ పండుగ ను జరుపుకున్నారు... ఢిల్లీలో వారికి రాఖీ కట్టడం జరిగింది వారు అక్క ఆశీస్సులు తీసుకొని రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తగూడ. వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన సిగ్గెంత ఫార్మర్ కంపెనీ




**తెలంగాణ సేన న్యూస్,/** మండల్,జిల్లా మేడ్చల్ మండల్ నూతన్ కాల్ గ్రామంలో : సింగెంత ఫార్మర్ కంపెనీ మేల్ అండ్ ఫిమేల్ రైతులతో వరి ని వేయించి.ఎకరానికి 80,000 రూ ఇస్తామని ముందు కంపెనీ యాజమాన్యం చెప్పింది.వరి పంట ఏసిన తర్వాత (క్రాపు) పంట తీసుకొనిపోయి.ఇప్పుడు 50,000 రూ ఇస్తామని చెప్పి.మరియు ఒక్కొక్కరికి 30,000 రూ వేశారు. ఇదేంటి అని రైతులు అడిగితే తీసుకుంటే తీసుకోండి లేదంటే లేదు అని కంపెనీ యాజమాన్యం బెదిరించడంతో. ఆ రైతులందరూ కలిసి కంపెనీ ముందే ధర్నా చేయడంతో మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు. కంపెనీ యజమాన్యంతో మాట్లాడి మీకు న్యాయం చేస్తాను అని రైతులకు హామీ ఇవ్వడంతో అక్కడనుండి రైతులు వెళ్లిపోవడం జరిగింది. ఒకవేళ రేపు గనక రఘునందన్ రావు న్యాయం చెయ్యకుంటే ఆ రైతులతోనే ఆ కంపెనీ ముందు అందరూ కలిసి ధర్నా చేస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.

## మురికికాలువలో శిశువు పిండం

- బయటకు తీసి ఆసుపత్రికి తరలింపు

- 5 నుంచి 6 నెలల వయస్సుగా గుర్తింపు



**భైంసా:ఆగష్టు 07:తెలంగాణ సేన న్యూస్ :** మున్సిపల్ కేంద్రమైన భైంసాలో గురువారం అమాన వీయ ఘటన వెలుగు చూసింది. స్థానిక నర్సింహనగర్ కాలనీ ప్రాంతంలోని వేదం హైస్కూల్ పక్కన, రేయిన్బో హైస్కూల్ ముందరి భాగంలోని మురికి కాలువలో శిశువు పిండం ఒకటి లభ్యమయ్యింది. గుర్తు తెలియని వ్యక్తులు శిశువు పిండాన్ని మురికి కాలువలో పారవేసినట్లుగా తెలిసింది. మధ్యాహ్నం వేళలో అక్కడి మార్గం మీదుగా వెలుతున్న కొందరు మురికి కాలువలోని పిండాన్ని గుర్తించడంతో ఘటన వెలుగు చూసింది. సంబంధిత సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు, మున్సి పల్ అధికారులు, సిబ్బందితో కలిసి మురికి కాలువలో పారవేయబడి ఉన్న శిశువు పిండాన్ని బయటకు తీసారు. అక్కడి నుంచి ఏరియా ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదికి తరలించారు. శిశువు పిండం ఐదు నుంచి ఆరు నెలల వయసు ఉన్నట్లు తెలిసింది. మురికి కాలువలో శిశువు పిండం లభ్యమవ్వడంతో భైంసాలో సంచలనం రేపింది.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసిన భైంసా సబ్ కలెక్టర్



**నిర్మల్, ఆగష్టు 07:తెలంగాణ సేన న్యూస్ :** గురువారం భైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.

## జిల్లా కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల రెండు రోజుల నిరాహార దీక్షలు

- సెప్టెంబర్ నుండి నిరవధిక సమ్మె హెచ్చరిక – కడారి రాములు




**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 07 (తెలంగాణ సేన) :** ఆగస్టు 6, 7 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు, కనీస వేతనం రూ.10,000 అమలు, ఇతర సమస్యల పరిష్కారాల కోసం నిరాహార దీక్షలు నిర్వహించారు.జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ నిరాహార దీక్షలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ రెండు రోజుల పాటు జిల్లాలో వంటలు పూర్తిగా బంద్ చేయగా, వందలాది కార్మికులు దీక్షల్లో పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా ఈ విధంగా నిర్వహించిన దీక్షలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన బకాయిలను ఇప్పటికీ చెల్లించలేదని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని తెలిపారు. సిలిండర్లు ఇచ్చినా గ్యాస్ పొయ్యిలను ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే ప్రభుత్వం గ్యాస్ పొయ్యిలు, వంట పాత్రలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1 నుంచి నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన రూ.10,000 జీతం ఇప్పటికీ అమలు కాలేదని, వెంటనే అమలు చేయకపోతే అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతామని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా, వయోపరిమితి (60 ఏళ్లు) దాటి పెన్షన్ రూ.9,000 ఇవ్వాలని, కనీస వేతనాన్ని రూ.26,000గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ నెలలో పార్లమెంటును ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుబేదా, రజిత, విజయ, లావణ్య, లక్ష్మి, మైసమ్మ, సత్తవ్వ, రాజమణి, జ్యోతి, నర్సయ్య, మల్లేశం, కొమురవ్వ, కమల తదితరులు పాల్గొన్నారు.

## గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభలో ప్రసంగిస్తున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**తెలంగాణసేన :** గోవా రాష్ట్రంలో ఆగస్టు 7న గురువారం అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించినట్లు తెలిపారు. మహాసభ లో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి కుల గణన చేపట్టి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టి నివేదికను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బిజెపి ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా గోవా లో జరుగుతున్న ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జీ చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మరుపల వీరస్వామి, మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య మీరాల కుమారస్వామి, కంచ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9ని హక్కుల పరిరక్షణ దినంగా జరుపండి



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 7 :** ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాల మూలంగా తన హక్కులను కోల్పోతున్న ఆదివాసి గిరిజన ప్రజానీకం ఆగస్టు 9ని హక్కుల పరిరక్షణ దినం గా జరుపుకోవాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని గురువారం రోజున మహబూబాబాద్ లోని కొమరం భీమ్ విగ్రహం ఎదురుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఐదు,ఆరు షెడ్యూల్ ఉల్లంఘిస్తూ పాలకవర్గాలు పరిపాలన సాగిస్తున్నాయని అన్నారు. తమ పై సాగుతున్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా ఆంగ్లేయులపై 75 సార్లు తిరుగు బాట్లు చేసిన ఘన చరిత్ర ఈ దేశ ఆదివాసులకు ఉందని రవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అపార ఖనిజ అటవీ సంపదలను విదేశీ స్వదేశీ భవన జాతి కంపెనీలకు దార దత్తాం చేయడానికి నూతన చట్టాలు తీసుకొస్తున్నారు. ఆదివాసి ప్రజలను నిర్మూలించే లక్ష్యంతో సాగుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవటానికి ఆదివాసి గిరిజన ప్రజలతోపాటు దేశ పీడిత ప్రజలు సంఘటితం కావాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసి ప్రాంతాలను గంపగుత్తగా రాసియడం జరిగిందని ఇది సహజ న్యాయ సూత్రాలకు రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలను ఆదివాసీ గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఇచ్చి వాటి అమలకు పూనుకోవటం లేదని అన్నారు. పిసా చట్టం, వనఫ్ 1/70, గిరి గిలాని కమిషన్ల సూచనలు ఉల్లాంగణాలు ఉదేశ పూర్వకంగానే జరుగుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఆదివాసి గిరిజన ప్రజలకు దూరం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా గత పోరాట వీరులైన కొమరం భీమ్, బీర్సా ముండా అల్లూరి, ఇలాంటి ఎందరో వీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం, రైతు సంఘం నాయకులు రామచంద్రర్, pyl నాయకులు ప్రవీణ్,వీరు నాయక్, వెంకన్న యాకయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండదండగా కమలాకర్

పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ కుట్రల్నీ ఎదిరించిన నాయకుడు

విద్యార్థి ఉద్యమ నాయకుడు నుంచి మంచి గుర్తింపు పొందిన నాయకుడు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సరైన మార్గమని ఎన్నో పోరాటాలు, ధర్నాలు రాస్తారోకోలు పాల్గొన్న వ్యక్తి

బీసీల ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి

ముఖ్యమంత్రి చే నేడు కీర్తి పొందిన బీసీ నాయకుడు

మానుకోట జిల్లా లో బీసీ ఉద్యమం ముందుకు తీసుకెళ్లండి.

ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా పట్ల కమలాకర్ ని అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

స్థానిక సంస్థల్లో బీసీలు సత్తా చాటాలి అని ముఖ్యమంత్రి సూచన

పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న వ్యక్తి అని ముఖ్యమంత్రికి వివరించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 7 :** 42% బీసీలకు కొరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కాంగ్రెస్ ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా నుంచి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ బీసీ నాయకుడు హస్తినా కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ధర్నా లో చురుకుగా పాల్గొన్న డోర్నకల్ బాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ నీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీలోని తన నివాసానికి పిలిపించుకొని అభినందించారు. జిల్లా నుంచి ముఖ్యపాత్ర పోషించి నందుకు బీసీల పట్ల నాయ కత్వం వహించాలని రేవంత్ రెడ్డి గునిగంటి కమలాకర్ కు సూచించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో బీసీలందరినీ ఐక్యం చేసి మహబూబాబాద్ జిల్లా తరఫున రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు నిర్విరామంగా శ్రమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు కమలాకర్ చెప్పుకొచ్చారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటై 42% బీసీలకు రిజర్వేషన్ రాకుండా చేయడం కోసం రెండు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బీసీల అందరం ఐక్యమై రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరం కాంగ్రెస్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ మెడల్ వంచైన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని గునిగంటి కమలాకర్ చెప్పారు.

## ఆగస్టు 9ని హక్కుల పరిరక్షణ దినంగా జరుపండి



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 7 :** ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాల మూలంగా తన హక్కులను కోల్పోతున్న ఆదివాసి గిరిజన ప్రజానీకం ఆగస్టు 9ని హక్కుల పరిరక్షణ దినం గా జరుపుకోవాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని గురువారం రోజున మహబూబాబాద్ లోని కొమరం భీమ్ విగ్రహం ఎదురుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఐదు,ఆరు షెడ్యూల్ ఉల్లంఘిస్తూ పాలకవర్గాలు పరిపాలన సాగిస్తున్నాయని అన్నారు. తమ పై సాగుతున్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా ఆంగ్లేయులపై 75 సార్లు తిరుగు బాట్లు చేసిన ఘన చరిత్ర ఈ దేశ ఆదివాసులకు ఉందని రవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అపార ఖనిజ అటవీ సంపదలను విదేశీ స్వదేశీ భవన జాతి కంపెనీలకు దార దత్తాం చేయడానికి నూతన చట్టాలు తీసుకొస్తున్నారు. ఆదివాసి ప్రజలను నిర్మూలించే లక్ష్యంతో సాగుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవటానికి ఆదివాసి గిరిజన ప్రజలతోపాటు దేశ పీడిత ప్రజలు సంఘటితం కావాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసి ప్రాంతాలను గంపగుత్తగా రాసియడం జరిగిందని ఇది సహజ న్యాయ సూత్రాలకు రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలను ఆదివాసీ గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఇచ్చి వాటి అమలకు పూనుకోవటం లేదని అన్నారు. పిసా చట్టం, వనఫ్ 1/70, గిరి గిలాని కమిషన్ల సూచనలు ఉల్లాంగణాలు ఉదేశ పూర్వకంగానే జరుగుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఆదివాసి గిరిజన ప్రజలకు దూరం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా గత పోరాట వీరులైన కొమరం భీమ్, బీర్సా ముండా అల్లూరి, ఇలాంటి ఎందరో వీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం, రైతు సంఘం నాయకులు రామచంద్రర్, pyl నాయకులు ప్రవీణ్,వీరు నాయక్, వెంకన్న యాకయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్ బిడ్ లో నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులు

పనులను ఆపివేయాలని కలెక్టర్ ఆదేశాలు

**ముధోల్:ఆగష్టు7(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ :మండలంలోని ఎడ్ బి డ్ గ్రామంలో సీసీ రోడ్డు పను లను ప్రారంభించకున్న బిల్లు లు స్వాహా చేసుకున్న సంఘ టన గురువారం వెలుగులోకి వచ్చింది. పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్ సిసీ రోడ్డు పనులను ప్రారంభించా రు. పనులు చేయకున్నా బిల్లు లు లేపుకున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి రావడంతో సీసీరోడ్డు పనులను తక్షణమే ఆపాలని ముధోల్ ఎంపీడీఓ శివ కుమా ర్ ను ఆదేశించారు. సమాచా రం అందుకున్న ఎంపీడీఓ హుటాహుటిన గ్రామానికి వెళ్లి సాయంత్రం సీసీరోడ్డు పనుల ను నిలిపివేశారు.

## యూరియా కోసం ఎవరు ఐరానా పడొద్దు

**- ఎస్ఐ రాజ్ కుమార్**



**కొత్తగూడ, తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో రైతులు యూరియా కోసం ఎవరు ఐరానా పడవద్దు అని ఎస్ ఐ రాజ్ కుమార్ అన్నారు. పోగుళ్లపల్లి సొసైటీ లో యూరియా కోసం వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. యూరియా రోజు వస్తుందని. కొంతమంది అవసరం ఉన్నా లేకున్నా తీసుకువెళ్లి స్టోరేజ్ చేయడం వల్ల . దూర ప్రాంతం నుండి వచ్చిన వారికి దొరకపోవడం వల్ల ఇబ్బంది ఏర్పడిందని . అధికారులతో మాట్లాడి గ్రామాల వారిగా యూరియా ఇవ్వటం కోసం ప్రయత్నం చేస్తానని రైతులకు సరిపోయే విధంగా యూరియా తెప్పించి అందిం చేందుకు కృషి చేస్తానని ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని రైతులకు తెలిపారు.

## రబింద్రా పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు



**ముధోల్,ఆగస్టు07(తెలంగాణసేన న్యూస్) :** మండల కేంద్రంలోని రబింద్ర ఉ న్నత పాఠశాలలో, ఆర్.యస్. యస్ ఆధ్వర్యంలో ముందస్తు గా రాఖీ పండుగ సంబురాల ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీ కట్టుకొన్నారు. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమిద్దరం కలిసి దేశానికి రక్ష, సమాజానికి రక్షా అని ఒకరినొకరు చెప్పు కుంటూ రాఖీ కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్.యస్.యస్ బాసర కార్యవాహ ముత్యం, రబీంద్ర పాఠశాల ప్రిన్సిపాల్ అ సంవార్ సాయినాథ్ లు మా ట్లాడుతూ..రాఖీ చాలా ప్రాచీ మైన పండుగని, పురాణాల ప్రకారం, శచీదేవి - ఇంద్రునికి, ద్రౌపదీ-కృష్ణునికి రాఖీ కట్టా రన్నారు. అన్న చెల్లెల్ల, అక్కా- తమ్ముళ్ళ అనుభందానికి ప్రతీ కగా రాఖి పండుగను జరుపు కుంటారన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్. యస్.యస్ కార్యకర్త లు నాగేష్,మణికంఠ,వణేష్, రాము,మహేష్ లుపాల్గొన్నారు

## దుబ్బాక శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో-

**నాలుగో రోజు ప్రత్యేక రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న. కత్తి కార్తిక గౌడ్..**



**తెలంగాణ సేన న్యూస్/ దుబ్బాక** నియోజకవర్గం:శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు నాలుగవ రోజు రథోత్సవం భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక కళలతో వైభవంగా నిర్వహించబడింది. మరియు భక్తుల భజనలు,సన్నాయి వాయిద్యాలు,కోలాటాలు, చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క భక్తులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆమె పిల్లల నృత్య ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా వీక్షించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ వారికి బహుమతులు అందజేశారు.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను ఆకట్టుకోవడమే కాక, ఉత్సవానికి ఒక ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి.ఇటువంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను నూతన తరం పిల్లలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నాయని కత్తి కార్తిక గౌడ్ అన్నారు.

## హుజురాబాద్ లో కార్డన్ సెర్చ్..

**57 ద్విచక్ర వాహనాలు, 7 అటోలు,8 ట్రాక్టర్లు,2 బుల్డోజర్లు,1కారును సీజ్..**







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 07 :** కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల ప్రకారం గురువారం రోజు తెల్లవారుజామున హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుజురాబాద్ టౌన్ ఏరియాలో గల మామిళ్ల వాడ లో " కమ్యూనిటీ కాంటాక్ట్ " అనే ప్రోగ్రాం ద్వారా ప్రజలతో పోలీస్ కాంటాక్ట్ మరియు భద్రత కలిగించే విషయంగా మామిండ్ల వాడలోని అనుమానితులను అనుమానిత ప్రదేశాలను చెక్ చేయడం జరిగింది.గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ వాటిపై అవగాహన చేయడం జరిగింది.ఇట్టి చెకింగ్ లో పోలీసు వారు 57 ద్విచక్ర వాహనాలను,7 అటోలను, 8 ట్రాక్టర్లను , రెండు బులోరాలను ఒక కారును సీజ్ అయినది. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ ,ఏసిపి హుజురాబాద్ మాధవి, హుజరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరియు రూరల్ సిఐ జమ్మికుంట టౌన్ ,జమ్మికుంట రూరల్ సిఐ, మరియు సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు మరియు స్పెషల్ పార్టీ పోలీసులు మరియు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈ సస్పెండ్

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**ముధోల్:ఆగష్టు 07:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ పీఆర్ పనుల్లో నకిలీ బిల్లుల వ్యవహారం వెలుగులోకి రావడంతో అక్కడి అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) సురేందర్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చాక తదుపరి విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నకిలీ బిల్లుల వ్యవహారం నిజమేనని తేలినందున ఆయన్ను సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు చట్టవిరుద్ధంగా వ్యవహరించకూడదని, భవిష్యత్‌లో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదిన వేడుకలు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు మహేష్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుంటుకు మహేష్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కొట్టాల శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మన్నె కృపానందం, టిల్లు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు

**ఘనంగా చేనేత మగ్గం విగ్రహ ఆవిష్కరణ**



**తెలంగాణసేన :** అగ్గి పెట్టేలో పట్టు వస్త్రాలు పట్టే విధంగా చేసే నైపుణ్యం గల చేనేత కార్మికులు బతుకులు నేడు దుర్భర స్థితిలో కొంత మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు తోడుగా ఉండి జీవనోపాధి కల్పించాలని మానవ జీవనశైలిలో చేనేత కార్మికులు ముఖ్యపాత్ర లో ఉన్నారని అలాంటి చేనేత కార్మికుల పరిస్థితులు లేదు దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రత్యేక రుణ సౌకర్యాలు అందిస్తూ పద్మశాలి యువతకు చేనేత రంగంలో నైపుణ్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, గజ్వేల్ లో చేనేత మగ్గం విగ్రహ ఏర్పాటుకు చేసిన నిర్వాహకులను,విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ మండల నాయకులు



**కొత్తగూడ తెలం గాణ సేన :** కొత్తగూడ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఇమ్మడి రాజ్ కుమార్ ను బిఆర్ఎస్ మండల కమిటీ అధ్య క్షుడు కొమ్మన బోయిన వేణు అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, సీనియర్ నాయకులు బానోత్ వీరన్న, మాజీ ఎంపిటిసి ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, మోకాళ్ల సంతోష రాణి వెంకటేష్, భూపతి తిరుపతి, మాజీ సొసైటీ చైర్మన్ గుగులోత్ రాములు నాయక్, మాజీ గుంజేడు ముసలమ్మ దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసం వెంకన్న, మాజీ సర్పంచ్ లు అజ్మీరా రజిత రమేష్ నాయక్ , బనోత్ సుగుణ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ తక్కలపెల్లి దేవేందర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగుల బాలకోమురు, బోల్లు రవి, లెంకల పల్లి శ్రీను, నాజ నాయక్, బోల్ల అనిల్ యాదవ్, కొర్ర హాచు నాయక్, సంగి మహేష్, బిజ్జ వెంకన్న, బోజ్యా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడి రేవంత్ జన్మదిన వేడుకలు




**తెలంగాణసేన :** మేడి ప్రభాకర్ - శ్రీలత దంపతుల ముద్దుల తనయుడు మేడి రేవంత్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని తన నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రేవంత్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రేవంత్ కి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపికి మీ సేవలు మరువలేనివి - తిరిగిరానివి



**నర్సంపేట తెలంగాణ సేన:**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గత 40 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లకు లొంగకుండా భారతీయ జనతా పార్టీ జెండాను కంటికి రెప్పలా నర్సంపేటలో కాపాడిన ధైర్యశాలి లితాగూర్ రవీందర్ సింగ్ (చిన్న) పార్టీ ఇచ్చిన ఎన్నో కార్యక్రమాలలో యువకుల కంటే చురుగ్గా పాల్గొని వారి ధైర్య సాహసాలని ఆదర్శంగా తీసుకునేలా మరియు భారతీయ జనతా పార్టీ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా లిఅటల్ బిహారీ వాజపేయి(గారితో నర్సంపేట నడిబొట్టులో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగిరేయించిన గొప్ప నాయకుడు బీజేపీ రవీందర్ సింగ్ (చిన్న) నిన్న రాత్రి 11:45 నిమిషాలకు అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మరియు వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము

# ఈ గింజల గురించి మీకు తెలుసా..? రోజూ తింటే అనేక లాభాలను అందిస్తాయి..!



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. అయితే వాస్తవానికి మనం తింటున్న పోషకాహారాలు కొన్నే. ఇంకా మనకు తెలియని ఎన్నో పోషకాహారాలు ఉన్నాయి. వాటిల్లో తోటకూర గింజలు కూడా ఒకటి. వీటినే అమరాంథ్ గింజలు లేదా రాజ్ గిరా విత్తనాలు అని కూడా పిలుస్తారు. ఈ గింజల గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ ఈ గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మధ్య, దక్షిణ అమెరికాలలో కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ గింజలను ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. ఇవి మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. ఈ గింజలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**నాన్ వెజ్ తినలేకపోతే..**

తోటకూర గింజలను తరచూ తినడం వల్ల వృక్ష సంబంధమైన ప్రోటీన్లు లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఈ గింజల్లో అనేక రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. లైసీన్ అనే అమైనో యాసిడ్ ఈ గింజల్లో అధికంగా ఉంటుంది. ఇది కండరాలకు శక్తిని అందిస్తుంది. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. బద్దకం పోతుంది. శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను ఈ గింజల ద్వారా పొందవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక తోటకూర గింజలను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

**మెదడు పనితీరుకు..**

ఈ గింజల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. దీంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చురుగ్గా ఆలోచిస్తారు. అలాగే శరీర మెటబాలిజం కూడా మెరుగు పడుతుంది. ఈ గింజల్లో ఉండే మెగ్నిషియం శరీరంలో నాడుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ గింజలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. తోటకూర గింజల్లో ఫాస్ఫరస్ సైతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

తోటకూర గింజల్లో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ గింజలను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ గింజలను తినవచ్చు. దీంతో ఎలాంటి అలర్జీలు రావు. ఈ గింజల్లో ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ గింజలను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా తోటకూర గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# చేనేతపై చిన్నచూపు



తెలంగాణ ఉద్యమంలో చేనేత వర్గం కీలకంగా పనిచేసింది. గ్రామీణ జీవన విధానంలో వ్యవసాయరంగం తర్వాత ప్రధానమైన జీవనోపాధిగా చేనేత వెలుగొందుతున్నది. తెలంగాణ అస్తిత్వంలో పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, దుబ్బాక, వరంగల్, కరీంనగర్ చేనేత వస్త్రాలు విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చేనేత రంగాన్ని ఒక ప్రధాన ఆర్థిక వ్యవస్థగా గుర్తించి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. చేనేత శాఖను కేటీఆర్ సమర్థవంతంగా నిర్వహించి చేనేత మరమగ్గాల రంగాల రెండింటిని అభివృద్ధి పరిచారు. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు రంగాలను పూర్తిగా విస్మరించి చేనేత కార్మికుల ప్రయోజనాలను కాలరాస్తున్నది. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు మించి ఒక పథకం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తదాన్ని తీసుకురాలేదు.

చేనేత కార్మికులకు రుణమాఫీ రూ.లక్ష వరకు చేస్తామని చెప్పి నేటికీ అమలుచేయని దుస్థితి. నూలు సబ్సిడీ స్థానంలో చేనేత కార్మిక కుటుంబాలకు ఏటా రూ.24 వేల చొప్పున ఇస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోలేదు. ఈ పథకం ప్రతిపాదనలు గత ప్రభుత్వంలోనివే. చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని మూడేండ్ల కాలవ్యవధి నుంచి రెండేండ్లకు కుదించారు. గత ప్రభుత్వంలో విడుదల చేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకంలోని నిధులను తాము విడుదల చేసినట్టుగా చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. చేనేత దినోత్సవ సందర్భంగా నిపుణులైన చేనేత కార్మికులకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో అవార్డులను ప్రవేశపెట్టింది గత కేసీఆర్ ప్రభుత్వం.

పద్మశాలి సమాజం కోసం కోకాపేటలో రెండున్నర ఎకరాలు, ఆత్మగౌరవ భవనం కోసం రూ.5 కోట్లను గత కేసీఆర్ ప్రభుత్వం కేటాయించింది. నేటికీ ఈ భవనం నిర్మాణం మొదలు కాలేదు. శాసనసభ, శాసనమండలిలలో టీఆర్ఎస్ పక్షాన చేనేత వర్గానికి చెందిన వ్యక్తులు ఇద్దరు సభ్యులుగా ఉన్నారు. సామాజిక న్యాయం మాట్లాడే కాంగ్రెస్ పార్టీ పద్మశాలి సమాజానికి ఏ విధమైన ప్రాతినిధ్యం కల్పించలేదు. అవకాశం ఉన్న చేనేత మరమగ్గాల కార్పొరేషన్లకు కనీసం చైర్మన్లను కూడా నియమించలేదు. అట్టహాసంగా పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి ఏడాది కావస్తున్నా నేటికీ నిధులను కేటాయించలేదు. సరి కదా చైర్మన్ నియామకం కూడా జరగలేదు.

ఇదంతా చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం నోటి మాటలతోనే సానుభూతిని చూపిస్తుంది తప్ప చేనేత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. ఇక ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని, టెస్కోకు పాలక మండలి ఎన్నికలు నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఏమైందో చేనేత మంత్రి చెప్పాలి. ప్రాథమిక చేనేత సహకార సంఘాల నుంచి నేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను కొనుగోలు చేయడంలో టెస్కో పూర్తిగా విఫలమైంది. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలలో కనీసం 50 శాతం ప్రభుత్వం కొనుగోలు చేసి వారి ఉపాధికి

**భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.**

ఇదిలా ఉంటే సిరిసిల్లను ఉరిసిల్లగా మారుస్తున్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వం ఆత్మహత్యలకు నిలయమైన సిరిసిల్ల మరమగ్గాల రంగాన్ని పునర్నిర్మించి అభివృద్ధిపరిచేందుకు అనేక పథకాలను అమలుచేసింది. ఆత్మహత్యలు లేని సిరిసిల్లగా తీర్చిదిద్దింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు.

బతుకమ్మ చీరలు ఆర్డర్ ఇవ్వడంలో ఆలస్యం చేయడం వల్ల అనేకమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. మరమగ్గాల రంగానికి సబ్సిడీతో కూడిన విద్యుత్తు సరఫరా ఆపివేయడంతో నేడు సిరిసిల్లలో సగానికి పైగా మరమగ్గాలు పనిచేయడంలేదు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రవేశపెట్టి రూ.వందల కోట్ల నిధులతో షెడ్లు నిర్మించింది గత ప్రభుత్వం. ఈ పథకాన్ని అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారన్న ఒకే ఒక కారణంతో సిరిసిల్లలో చేనేత కార్మికుల మీద కక్ష తీర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది.

తనను గెలిపించలేదని అక్కడి కాంగ్రెస్ ఇంచార్జ్ మరమగ్గాల రంగం అభివృద్ధి కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టకుండా అడ్డుపడుతున్నారు. నేడు సిరిసిల్లలో ఉపాధి లేక చేనేత కార్మికులు తిరిగి మహారాష్ట్రకు, గుజరాత్‌కు వలసలు పోయే పరిస్థితి దాపురించింది. నిజంగా చేనేత కార్మికుల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సిరిసిల్ల నేత కార్మికుల సమస్యల మీద హౌజ్ కమిటీని ఏర్పాటుచేసి పరిష్కరించాలి.

## రోజూ పచ్చి కొబ్బరిని తింటే ఎన్నో లాభాలు.. తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..

పచ్చి కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో ఉదయం టిఫిన్‌లోకి చట్నీ చేస్తారు. కూరల్లోనూ పచ్చి కొబ్బరి వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చి కొబ్బరిలో ఉంటాయి. పచ్చి కొబ్బరిని తింటే పలు వ్యాధులు నయం కూడా అవుతాయని అంటున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో మాంగనీస్, కాపర్, సెలీనియం, ఐరన్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.

**ఎముకల ఆరోగ్యానికి..**

పచ్చి కొబ్బరిలో ఉండే మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు, ప్రోటీన్లను జీర్ణం చేయడంలో శరీరానికి సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. వీటిని లివర్ నేరుగా గ్రహిస్తుంది. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శారీరక శ్రమ చేసే వారికి, వ్యాయామం చేసేవారికి శక్తి వెంటనే లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ ఉత్సాహంగా పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ కొబ్బరిని తింటే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది.



**జీర్ణ వ్యవస్థకు..**

పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో మోనో లారిన్ అనే సమ్మేళనంగా మారుతుంది. మోనో లారిన్ యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ కొబ్బరిలో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు థర్మో జెనెసిస్ అనే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చయి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు.

# ఓటమి తప్పదని కూటమికి అర్థమైంది



అందుకే దాడులు చేశారు.. పులివెందుల అల్లర్లపై వైఎస్ జగన్ %ూ జీుస్త్రుఅ% ఎ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలని కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి దాడులను బలంగా తిప్పికొడదామని పిలుపునిచ్చారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్సీ రమేశ్‌పై టీడీపీ కార్యకర్తలు చేసిన దాడిని జగన్ ఖండించారు.ఓటమి తప్పదని కూటమికి అర్థమైంది.. అందుకే దాడులు చేశారు.. పులివెందుల అల్లర్లపై వైఎస్ జగన్ధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలని కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి దాడులను బలంగా తిప్పికొడదామని పిలుపునిచ్చారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్సీ రమేశ్‌పై టీడీపీ కార్యకర్తలు చేసిన దాడిని జగన్ ఖండించారు.పులివెందులలో జరిగిన అల్లర్లలో గాయపడిన వైసీపీ నాయకులతో వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడారు. వైసీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదని కూటమి నేతలకు అర్థమైందన్నారు. అందుకే భయోత్పాతం సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి నాయకుల అనైతిక కార్యక్రమాలు అన్నింటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

# రాచరికాన్ని తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

**రేషన్‌కార్డుల పంపిణీలో సబితాఇంద్రారెడ్డికి అవమానం**

**వార్డు మెంబర్ కానివాళ్లకు వేదికపై ఆహ్వానమా?**

**రాష్ట్రంలో ప్రొటోకాల్ ఉందా? లేదా?**

**మాజీమంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ ఆగ్రహం**



రేవంత్‌రెడ్డి పాలన రాచరికాన్ని తలపిస్తున్నదని మాజీమంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్, ఆగస్టు 6 రేవంత్‌రెడ్డి పాలన రాచరికాన్ని తలపిస్తున్నదని మాజీమంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి ఆమె మాట్లాడారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బాలాపూర్‌లో రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జరిగిన అవమానం పట్ల అగ్గిమీద గుగ్గిలమయ్యారు. వార్డు సభ్యులుగా గెలవలేని వారిని అధికారిక వేదికలపై కూర్చోబెడుతున్న కాంగ్రెస్ సర్కారు వైఖరిని తూర్పారపట్టారు.రేషన్‌కార్డుల పంపిణీలో ప్రొటోకాల్ పాటించాలని సబితా ఇంద్రారెడ్డి కోరడం తప్పెలా అవుతుందని నిలదీశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సబితకు, ఎమ్మెల్సీ సురభివాణీదేవికి కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మహేశ్వరం లాంటి పెద్ద నియోజక వర్గంలో ప్రభుత్వం కేవలం 1000 కార్డులు మాత్రమే ఇవ్వడం ఏంటని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పి, మహిళలతో ఓట్లు వేయించుకుని, చివరకు వారినే అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. 4 లక్షల ఇండ్లు ఇస్తామన్న కాంగ్రెస్ సర్కారు కేవలం 2 ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, 2 ఇండ్లను కట్టడానికి 20 నెలల పట్టిన ఈ ప్రభుత్వానికి 4 లక్షల ఇండ్లు కట్టడానికి ఎన్ని నెలలు పడుతుందోనని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెసోళ్లు ఢిల్లీలో మరో కొత్త డ్రామాకు శ్రీకారం చుట్టారని విమర్శించారు.రాష్ట్రంలో ప్రొటోకాల్ ఉందా? లేదా?కాంగ్రెస్ సర్కారులో ప్రొటకాల్ పాటిస్తున్నారా? లేదా? అని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ప్రశ్నించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. ప్రొటోకాల్ విషయంలో మహిళలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని, అవసరమైతే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం తీరు దుర్మార్గం..సబితా ఇంద్రారెడ్డి విషయంలో ప్రొటోకాల్ పాటించకపోవడం దుర్మార్గమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారిక వేదికలపై కాంగ్రెస్ నేతలను ఎలా కూర్చోబెడతారని ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆ వేదికపై ఉండగానే సబితాఇంద్రారెడ్డికి అవమానం జరిగిందని తెలిపారు


# రేవంత్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్

**రేవంత్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్**

**రాహుల్, మల్లికారుజనఖర్గే ధర్నాకు ఎందుకు రాలే?**

**రాహుల్, రేవంత్‌రెడ్డివి వేర్వేరు అభిప్రాయాలు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజం**



42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా పేరిట రేవంత్‌రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా పేరిట రేవంత్‌రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ డ్రామా అట్టర్‌ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు కూతవేటు దూరంలోనే ఉన్న ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ , బీసీ కన్నా బీహారే ముఖ్యమని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తారనే నమ్మకం రాహుల్, ఖర్గేతోపాటు తెలంగాణ ప్రజలకూ లేదనే విషయం ఈ ధర్నాతోనే స్పష్టమైందని పేర్కొన్నారు. 'మేం గుజరాత్‌లో అడగలేదు, ఉత్తరప్రదేశ్‌లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు. తెలంగాణలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం' అని రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్‌గాంధీ 'ఈ పోరాటం తెలంగాణ కోసమే కాదు, యావత్తు దేశం కోసం చేస్తున్న పోరాటం' అని ట్వీట్ చేశారని గుర్తుచేశారు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్‌గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాలల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని మండిపడ్డారు.

# నందీశ్వరస్వామివారికి విశేష అభిషేకాలు

త్రయోదశి సందర్భంగా బుధవారం శ్రీశైల క్షేత్రంలో నందీశ్వరస్వామి పరోక్షసేవల్లో భాగంగా విశేష అర్చనలు నిర్వహించారు. ప్రతీ మంగళవారం, త్రయోదశి రోజుల్లో సర్కారీ సేవగా ఈ కైంకర్యాలు నిర్వహించడం ఆవాయితీగా వస్తున్నది. శ్రీశైలం : త్రయోదశి సందర్భంగా బుధవారం శ్రీశైల క్షేత్రంలో నందీశ్వరస్వామి పరోక్షసేవల్లో భాగంగా విశేష అర్చనలు నిర్వహించారు. ప్రతీ మంగళవారం, త్రయోదశి రోజుల్లో సర్కారీ సేవగా ఈ కైంకర్యాలు నిర్వహించడం ఆవాయితీగా వస్తున్నది. ప్రతి నెలలో త్రయోదశి రోజుల్లో అనగా శుద్ధ త్రయోదశి, బహుళ త్రయోదశి రోజుల్లో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కల్పిస్తున్న విషయం తెలిసిందే. బుధవారం పరోక్ష సేవలో 21 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని,ప్రజలంతాసుఖంతోషాలతోఉండాలనిఅర్చకస్వాములు,పండితులుసంకల్పం చెప్పారు. అనంతరంకార్యక్రమం నిర్విఘ్నం గాజరగాలనిమహాగణపతిపూజనుజరిపించారు. తర్వాతన ందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలు, ఫలోదకాలు, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం, మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం చేశారు. చివరగా నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించి.. వృషభసూక్తం సహా పలు వేదమంత్రాలను పఠించి విశేష అభిషేకం నిర్వహించారు. చివరగా నందీశ్వరస్వామివారికి నూతనవస్త్రాలు, నానబెట్టిన శెనగలను నందీశ్వరస్వామికి సమర్పించారు. త్రయోదశి రోజున జరిగేనందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116సేవరుసు సేవా రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.



తీస్త్ర,వెబ్‌సైట్‌లోబుక్‌చేసు కోవచ్చని.. నందీ శ్వరస్వామివారి ఆరాధనతో సంతాన ప్రాప్తి, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, రుణబాధలు తీరుతాయని, మానసిక ప్రశాంతతచేకూరుతుందని పేర్కొం టున్నారు. వివరాలకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 8333901351/52/53 సంప్రదించవచ్చున్నారు

# ఫిజిక్స్ చూసి పెళ్లిళ్లు.. కెమిస్ట్రీ బాగోలేదని విడాకులు తీసుకుంటున్నారు.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు



భారతీయ వివాహ వ్యవస్థలో వస్తున్న మార్పులపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మన కుటుంబ, వివాహ వ్యవస్థ చూసే ప్రపంచ దేశాలు గౌరవిస్తాయని తెలిపారు. కానీ నేడు వివాహ వ్యవస్థపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిజిక్స్ చూసి పెళ్లిళ్లు.. కెమిస్ట్రీ బాగోలేదని విడాకులు తీసుకుంటున్నారు..వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలుభారతీయ వివాహవ్యవస్థలో వస్తున్న మార్పులపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మన కుటుంబ, వివాహ వ్యవస్థ చూసేప్రపంచ దేశాలు గౌరవిస్తాయని తెలిపారు. కానీ నేడు వివాహ వ్యవస్థపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఫిజిక్స్‌చూసిపెళ్లిళ్లుచేసుకుం, టు న్నారు..కెమిస్ట్రీ బాగోలేదని విడాకులుతీసుకుంటున్నారని తెలి పారు. 56 ఏళ్లుగా బీజేపీకి సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్త వల్లూరు శ్రీమన్నారాయణ అభినందన సభను విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఏ పని అయినా ఇష్టపడి చేస్తే.. కష్టం అనేది ఉండదని తెలిపారు.రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వెంకయ్య నాయుడు సూచించారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో ఎవరూ ఏ పార్టీకి చెందిన వారో స్పష్టంగా తెలియని స్థితి ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ మారే నాయకుల పరిస్థితి బస్సుల రాకపోకలాగా మారిపోయిందని విమర్శించారు. గతంలో నాయకులు ఒక పార్టీ విడిచి మరో పార్టీలో చేరడానికి సిద్ధాంతాలు కారణాలు ఉండేవని.. ఇప్పుడు డైపర్లు మార్చినంత సులువుగా పార్టీలు మారుతున్నారని ఎద్దేవా చేశారు. ఇది రాజకీయాలకు తగదని వ్యాఖ్యానించారు.ఒక పార్టీని నమ్మి, ఆ పార్టీ కోసం పనిచేసేవారే నిజమైన నాయకుడు అని వెంకయ్య నాయుడు అన్నారు. ఈ విషయంలో శ్రీమన్నారాయణ చాలామందికి ఆదర్శమని అన్నారు. జట్కా బండ్లపై తిరిగి వాజ్‌పేయి, అద్వానీతో ప్రచారం చేసిన రోజుల్లో నుంచే శ్రీమన్నారాయణ బీజేపీ పదవుల ఆశ లేకుండా, కేవలం నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేశారు. శ్రీమన్నారాయణ నిబద్ధత ప్రతి కార్యకర్తకు ఆదర్శమని తెలిపారు. రాజకీయ నాయకుల నడవడిక, పనితీరును ప్రజలు గమనించాలని సూచించారు. ఎదుటివారితో గౌరవ మర్యాదలు పాటిస్తే.. అదే గౌరవం మనకీ దక్కుతుందని తెలిపారు. కుటుంబమంతా కలిసి అన్యోన్యంగా ఉంటే ఆ బలమే వేరని పేర్కొన్నారు. శ్రీమన్నారాయణ అందరినీ గౌరవిస్తూ.. సహకరిస్తూ తన ప్రత్యేకతతో అందరికీ ఆప్తులుగా మారారని చెప్పారు.

# కాంగ్రెస్ నేతపై వాటర్ బాటిల్ తో దాడి చేసిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే!

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జంకాపూర్‌లో గందరగోళం**

**రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర వాగ్వాదం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ నేత శ్యామ్‌నాయక్ మధ్య మాటల యుద్ధం**

**అదనపు కలెక్టర్ సమక్షంలోనే ఘటన**



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ కార్యక్రమం రసాభాసగా మారింది. రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన సభలో అధికార, విపక్ష పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఏకంగా అదనపు కలెక్టర్ చూస్తుండగానే ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్యామ్‌నాయక్‌పై వాటర్ బాటిళ్లు విసిరే వరకు పరిస్థితి వెళ్లింది. ఈ ఘటనతో సభా ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.వివరాల్లోకి వెళితే, జిల్లాలోని జంకాపూర్‌లో గురువారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ నేత శ్యామ్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరు నేతల మధ్య ఎన్నికల హామీల అమలుపై చర్చ మొదలైంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు తులం బంగారం వంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. దీనిపై శ్యామ్‌నాయక్ వెంటనే స్పందిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభు త్వం కూడా ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని, నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఎదురు దాడికి దిగారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం ముదిరింది. శ్యామ్‌నాయక్ వ్యాఖ్యలతో తనను అవమానించారని భావించిన కోవ లక్ష్మి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో తన ముందున్న వాటర్ బాటిళ్లను తీసి ఆయనపైకి విసిరారు. ఊహించని ఈ పరిణామంతో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. వెంటనే అధికారులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు.

# బనకచర్ల కోసం మేడిగడ్డ బద్నాం

**బనకచర్ల కోసం మేడిగడ్డ బద్నాం**

**కమిషన్ నివేదిక కాదది..కాంగ్రెస్, బీజేపీల కుట్రల చిట్టా**

**కాళేశ్వరం ప్రాజెక్టును అప్పగిస్తే నీళ్లిచ్చి చూపిస్తం**

**చంద్రబాబు ప్రోద్బలంతో వండి వార్చిన రిపోర్టు**

**బాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేసే కుతంత్రం**

**స్థానిక ఎన్నికల్లో లబ్ధికోసం నివేదిక పేరిట డ్రామాలు**

**కామారెడ్డి డిక్లరేషన్ దగా.. 420 హామీలతో మోసం**

**మరోసారి వంచించేందుకే జంతర్‌మంతర్ ఫీట్లు**

**నిప్పులు చెరిగిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**



ఏపీ బనకచర్ల ప్రాజెక్టు కోసం మన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బరాజ్‌ను బలిపెడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కమిషన్ నివేదిక పేరిట కాంగ్రెస్ డ్రామాలకు తెరలేపిందని మండిపడ్డారు. ఎవరేమన్నా కాళేశ్వరమే తెలంగాణకు జీవధార. తెలంగాణను ఎడారిగా మార్చే కుట్రలు మరో మూడేండ్లు ఉంటయి. ఆ తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. ప్రాజెక్టును కేసీఆరే బతికిస్తడు. కాళేశ్వరం నీళ్లను చివరి ఇంచు వరకు ఇస్తం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగిస్తే మూడంటే మూడు రోజుల్లో నీళ్లిస్తం. కాంగ్రెస్ ప్రభుత్వానికి కుట్రలు తప్ప రైతులకు నీళ్లివ్వాలనే సోయి లేదుకాళేశ్వరంపై ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు కాదది.. చంద్రబాబు ప్రోద్బలంతో బీజేపీ, కాంగ్రెస్ వండివార్చిన కుట్రల చిట్టా. నివేదికలో కించిత్ వాస్తవం కూడా లేదు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర పన్నుతున్నరు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తున్నది. –జగదీశ్‌రెడ్డిఏపీ బనకచర్ల ప్రాజెక్టు కోసం మన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బరాజ్‌ను బలిపెడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కమిషన్ నివేదిక పేరిట కాంగ్రెస్ డ్రామాలకు తెరలేపిందని మండిపడ్డారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూర్.ఎస్ మండలంలో రేషన్‌కార్డులు, ఇండ్ల నిర్మాణాలకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. ఏడాదిన్నరగా రైతులను ఎండబెడుతూ కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఏకైక లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ సర్కారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో కొంచెం కూడా వాస్తవం లేదని, ఇదంతా మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని ఆగ్రహం వ్యక్తంచేశారు.నివేదిక పేరి ట ప్రభుత్వం మోసపూరిత ప్రచారం చేస్తున్నదని, అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచా రం చేస్తున్నారని,పత్రికల్లో విషపు రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. 'ఉద్యమం నుంచి వచ్చినోళ్లం.. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు' అని తేల్చిచెప్పారు. అసలు కమిషన్ రిపోర్టును తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతున్నదని వివరించారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే కమిషన్ నివేదిక పేరిట విషప్రచారం చేస్తూ ప్రజలను మరోసారి మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తున్నదని నిప్పులు చెరిగారు. కేసీఆర్ ముందుచూ పు పాలన వల్లే తెలంగాణలో అద్భుత ఫలితాలు వచ్చాయని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్ర భుత్వం విఫలమైందని, కేసీఆర్‌కు పేరొస్తుందనే విషం కక్కుతున్నదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును తమకు అప్పగిస్తే మోతె వరకూ నీళ్లిచ్చి చూపిస్తామని వెల్లడించారు. ఇటీవల తాను కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అందరికీ వివరించానని ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగిస్తే మూడంటే మూడు రోజుల్లో నీళ్లిస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై జరుగుతున్న కుట్రలపై శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. ఇందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు.

**కామారెడ్డి డిక్లరేషన్ దగా**

కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ అంతా దగా అని జగదీశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు ఓట్లు వేయించుకుని మోసం చేసిందని మండిపడ్డారు. 420 దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను, తులం బంగారం, రూ.2500 ఇస్తామని మహిళలను, రూ.15000 ఇస్తామని రైతులను మోసం చేసిందని ఫైర్ అయ్యారు. రైతులకు నీళు ,, ఎరువులు ఇవ్వకుండా అరిగోస పెడుతున్నదని వాపోయారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మరోసారి బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలకు ముఖం చూపెట్టలేక, మభ్యపెట్టేందుకు, వ్యతిరేకతను కప్పిపుచ్చుకొనేందుకు ఇప్పుడు జంతర్‌మంతర్ వద్ద డ్రామాల ఫీట్లు వేస్తున్నదని విమర్శించారు. వరుస మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తున్నదని చురకలంటించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు కమిషన్ నివేదిక పేరిట కాంగ్రెస్ విషప్రచారం చేస్తున్నది. మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నది. రెండేండ్లుగా చెప్పిందే చెప్పి కేసీఆర్‌పై ఏడుపు తప్ప ప్రజలకు ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ను ఏమీ చేయలేరు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శుక్రవారం 08 - 08 - 2025

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..




తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఏ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి..

### ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..







వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 9

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.

6 / 9

బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

7 / 9

రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

8 / 9

గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హెూల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హెూల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# టారిఫ్‌లపై ఆందోళనలు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అన్నంత పనీ చేశారు. రష్యాతో వాణిజ్యాన్ని తగ్గించుకోకపోతే 24 గంటల్లో మరిన్ని సుంకాలుంటాయని హెచ్చరించినట్టుగానే 25 శాతం అదనపు సుంకాలను విధించారు. దీంతో భారతీయ వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నది. : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అన్నంత పనీ చేశారు. రష్యాతో వాణిజ్యాన్ని తగ్గించుకోకపోతే24గంటల్లో మరిన్ని సుంకాలుంటాయని హెచ్చరించినట్టుగానే 25 శాతం అదనపు సుంకాలను విధించారు. దీంతో భారతీయ వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నది. అమెరికా నుంచీ ఇదే స్పందన వస్తుండటం గమనార్హం.ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు ప్రమాదంలో పడేలా ఉన్నాయి. ఇరు దేశాల ప్రతినిధులు పరిస్థితి చేజారిపోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ 25 శాతం అదనపు సుంకాలతో అమెరికాకు భారత్ నుంచి వచ్చే చాలా వస్తూత్పత్తులు ప్రభావితం అవుతాయి.

**-వెండీ కట్లర్, అమెరికా మాజీ డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్**

ట్రంప్ టారిఫ్‌లు అమెరికాకు భారత్ నుంచి జరిగే ఎగుమతుల్లో 40-50 శాతాన్ని ప్రభావితం చేయవచ్చు. సుంకాలతో మార్కెట్‌లో భారతీయ వస్తూత్పత్తుల ధరలు పెరిగిపోతాయి. అంతిమంగా ఆయా దిగుమతులు పడిపోయే ప్రమాదం ఉన్నది. తాజాగా విధించిన 25 శాతం అదనపు సుంకాలతో అమెరికా వాణిజ్య భాగస్వాముల్లో భారత్‌పైనే అధిక సుంకాలు పడుతున్నట్టవుతున్నది.

**-అజయ్ శ్రీవాత్సవ, జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు**

ట్రంప్ తాజాగా ప్రకటించిన అదనపు సుంకాలు దిగ్భ్రాంతికరం. ఈ నిర్ణయం ప్రభావం ఆ దేశానికి వెళ్లే 55 శాతం భారతీయ ఎగుమతులపై ఉంటుంది. టెక్స్‌టైల్స్, మెరైన్, తోలు ఉత్పత్తులు, రత్నాలు-ఆభరణాల ఎగుమతులకు దెబ్బే.దీదేశంలో ద్రవ్యోల్బణంపై అమెరికా టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండబోదు. ద్రవ్యోల్బణంలో 50 శాతం వాటా ఆహారోత్పత్తులదే. అంతర్జాతీయ పరిణామాలతో వీటి ధరలు పెరిగే అవకాశాల్లేవు

# దేశ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు.. వడ్డీరేట్ల కోతలకు బ్రేక్

**దేశ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు.. వడ్డీరేట్ల కోతలకు బ్రేక్**

**ద్రవ్య సమీక్షలో రెపోరేటును యథాతథంగానే ఉంచిన రిజర్వ్ బ్యాంక్**

**ట్రంప్ టారిఫ్‌లు, పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై బెంగ**

**జీడీపీ ప్రగతికి మార్కెట్‌లో మందగమనం సెగ**

**దేశ ఆర్థిక వ్యవస్థపై మందగమనం మబ్బులు కమ్ముకుంటున్నాయా?**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బుధవారం ముగిసిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ ఏడాది మొదలు జరిగిన ద్రవ్య సమీక్షల్లో రెపోరేటును వరుసగా తగ్గిస్తూ వచ్చిన ఆర్బీఐ.. ఈసారి మాత్రం ఈ పరుగుకు బ్రేక్ వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల నడుమ వేచిచూసే ధోరణిని అవలంభించింది. ఓవైపు ట్రంప్ టారిఫ్‌లు.. మరోవైపు విజృంభిస్తున్న ద్రవ్యోల్బణం.. ఇంకోవైపు మార్కెట్‌లో పడిపోతున్న డిమాండ్.. వడ్డీరేట్ల కోతలకు చెక్ పెట్టాయా?సాదాసీదాగా ముగిసిన రిజర్వ్ బ్యాంక్ తాజా ద్రవ్య సమీక్షతో ఇప్పుడివే సంకేతాలు వస్తున్నాయి మరి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో ఇక వడ్డీరేట్లు తగ్గడం కష్టమేనన్న అభిప్రాయాలూ వస్తుండటం గమనార్హం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బుధవారం ముగిసిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ ఏడాది మొదలు జరిగిన ద్రవ్య సమీక్షల్లో రెపోరేటును వరుసగా తగ్గిస్తూ వచ్చిన ఆర్బీఐ.. ఈసారి మాత్రం ఈ పరుగుకు బ్రేక్ వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల నడుమ వేచిచూసే ధోరణిని అవలంభించింది. ఈ క్రమంలోనే ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ).. తటస్థ వైఖరితోనే ముందుకెళ్లాలని, రెపోరేటును 5.5 శాతం వద్దే ఉంచాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. అంతకుముందు ఫిబ్రవరి (25 బేసిస్ పాయింట్లు), ఏప్రిల్ (25 బేసిస్ పాయింట్లు), జూన్ (50 బేసిస్ పాయింట్లు)లలో జరిగిన ద్రవ్య సమీక్షల్లో రెపోరేటును 100 బేసిస్ పాయింట్లు (1 శాతం) తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈసారీ ఈ కోతలు కొనసాగవచ్చన్న అంచనాలైతే ఏర్పడ్డాయి. కానీ అందుకు విరుద్ధంగా వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే పాలసీ మీటింగ్‌ను సాదాసీదాగా ఆర్బీఐ కానిచ్చేసింది.

**ఇదీ సంగతి..**

తగ్గినట్టే తగ్గి ద్రవ్యోల్బణం గణాంకాలు మళ్లీ పెరుగుతుండటంతో ఆర్బీఐ అప్రమత్తమవుతున్నది. అందుకే ఈసారి వడ్డీరేట్ల కోతల్ని ఆపేసినట్టు విశ్లేషకులు చెప్తున్నారు. మున్ముందు ద్రవ్యోల్బణం పెరిగితే వడ్డీరేట్లను తిరిగి పెంచవచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. ఇందుకు తగ్గట్టుగానే ఈ ఏడాది చివరికల్లా ప్రధాన ద్రవ్యోల్బణం పెరిగే వీలుందని గవర్నర్ మల్హోత్రా చెప్పడం గమనార్హం. అలాగే బ్యాంక్ రుణాలకు లేని డిమాండ్.. మార్కెట్‌లో స్తబ్ధతను సూచిస్తున్నది. ఆహారేతర రంగంలో ఈ ఆర్థిక సంవత్సరం రుణాల వృద్ధి 11 శాతానికే పరిమితమైంది. గత ఆర్థిక సంవత్సరం ఇది 20.2 శాతంగా ఉన్నది. ఇక అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై గురువారం నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి. అలాగే రష్యాతో ముడి చమురు, రక్షణ సంబంధిత వాణిజ్య లావాదేవీలను కొనసాగిస్తున్నందుకుగాను మరో 25 శాతం అదనపు సుంకాలను ట్రంప్ బుధవారం విధించారు. గతంలో వేసిన టారిఫ్‌లతోనే భారత జీడీపీ అంచనాలు పడిపోయిన నేపథ్యంలో ఈ కొత్త సుంకాలు.. దేశ వృద్ధిరేటు ప్రగతికి ఇంకెన్ని కత్తెర్లు వేస్తాయో అన్న అనుమానాలు కలుగుతున్నాయిప్పుడు. ఇందుకు తగ్గట్టుగానే ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్.. భారత మార్కెట్‌లో మందగమనం ఛాయలు అలుముకుంటున్నట్టు చెప్పడం అన్ని వర్గాల్లో ఒకింత ఆందోళననే కలిగిస్తున్నది.మీ కంటే మేమే నయం



**ట్రంప్ 'డెడ్ ఎకానమీ' వ్యాఖ్యలకు మల్హోత్రా కౌంటర్**

భారతీయ ఆర్థిక వ్యవస్థనుద్దేశించి ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి అమెరికా కంటే భారత్ ద్వారా జరుగుతున్న మేలే ఎక్కువన్నారు. వరల్డ్ ఎకానమీ వృద్ధిరేటులో భారత్ వాటా దాదాపు 18 శాతంగా ఉంటే, అమెరికా సుమారు 11 శాతం వద్దే ఉందని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేము బాగానే ఉన్నాం. రాబోయే రోజుల్లో ఇంకా బాగుపడ్తాం' అని ట్రంప్‌కు చురకలంటించారు. కాగా, దేశ జీడీపీ బలోపేతానికి అవసరమైన చర్యల కోసం ఆర్బీఐ నుంచి కావాల్సినంత మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా మల్హోత్రా స్పష్టం చేశారు. కేవలం ద్రవ్య విధానంతోనేగాక, పలు రెగ్యులేటరీ విధానాల ద్వారా కూడా భారత ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఆర్బీఐ నిలుస్తున్నదని చెప్పారు. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠాలకు పతనమవుతున్న నేపథ్యంలో దేశంలో విదేశీ మారకపు నిల్వలు సరిపడా ఉన్నాయని, వాటితో 11 నెలలు అన్ని దిగుమతుల్ని సజావుగా చేసుకోవచ్చని తెలిపారు

# మరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్.. అదనంగా 25శాతం సుంకాలు.. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను మరోసారి టార్గెట్ చేశారు. మిత్రదేశం అని చెప్పుకుంటూనే 50శాతం సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేపడుతుండడంతోపై ట్రంప్ 25శాతం అదనంగా సుంకాలు విధించారుఖమరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్.. అదనంగా 25శాతం సుంకాలు.. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు..! అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను మరోసారి టార్గెట్ చేశారు. మిత్రదేశం అని చెప్పుకుంటూనే 50శాతం సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేపడుతుండడంతోపై ట్రంప్ 25శాతం అదనంగా సుంకాలు విధించారు. సుంకాలు అమలు చేసేందుకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. సుంకాలు ఆగస్టు 7 నుంచి అమలులోకి రానున్నాయి. అదనపు సుంకాలు 21 రోజుల తర్వాత అమలులోకి వస్తుంది. ట్రంప్ తొలి సుంకాలు అమలులోకి రావడానికి 14గంటల ముందు అదనంగా సుంకాలు విధించేందుకు ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేశారు. జులై 30న ట్రంప్ భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25శాతం సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పన్నుల ఆగస్టు 7 నుంచి అమలులోకి రానుండగా.. అదనపు సుంతకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తాయి. రష్యా నుంచిభారీగా చమురును కొనుగోలు చేస్తుందని.. ిద్వారా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా అధ్యక్షుడువ్లాదిమిర్‌పుతిన్‌కు సప ాయపడుతుందనిట్రంప్ పేర్కొన్నారు.అమెరికాఅధ్యక్షుడుసం తకా లు చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం.. రష్యాపై ఉక్రెయిన్ దాడి కారణంగా మార్చి 8, 2022న కొన్ని దిగుమతులు, పెట్టుబడులను నిషేధించారు. ఏప్రిల్ 15, 2021న అమెరికా సైతం ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం.. రష్యా నుంచి ముడి చమురు, పెట్రోలియం, పెట్రోలియం ఇంధనం, సంబంధిత ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడాన్ని అమెరికాలో నిషేధించారు. రెండో ఉత్తర్వు ప్రకారం.. భారతదేశంపై సుంకాలు విధించే ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులో.. భారత ప్రభుత్వం ప్రస్తుతం రష్యన్ ఫెడరేషన్ నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురును దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిసింది. వర్తించే చట్టాల ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలో భారతదేశం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది. ఈ ఉత్తర్వులోని సెక్షన్ 3 ప్రకారం.. వినియోగం కోసం యూఎస్‌లోకి ప్రవేశించే, వినియోగం కోసం గోడౌన్ నుంచి తొలగించబడిన వస్తువులపై ఈ సుంకం వర్తిస్తుంది.ఈ అదనపు సుంకం 21 రోజుల తర్వాత అంటే ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుంది. అయితే, ఈ మినహాయింపు ఓడరేవు నుంచి నౌకలో లోడ్ చేయబడిన, తుది రవాణా మోడ్‌లో 21 రోజుల్లోపు యూఎస్‌లోకి ప్రవేశించిన వస్తువులకు వర్తిస్తుంది. ఇతర దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నాయో లేదో తెలుసుకునే పనిని అధ్యక్షుడు ట్రంప్ తన వాణిజ్య మంత్రికి అప్పగించారు. ఈ దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ సోమవారం భారత్‌పై భారీ సుంకాలు విధిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. భారతదేశం నుంచి అమెరికాకు పంపే వస్తువులపై సుంకాలు పెద్ద మొత్తంలో పెంచబోతున్నామన్నారు. రష్యా నదేశాలకు అమ్మి, దాన్నుంచి భారీ లాభాలను ఆర్జిస్తోందని ట్రంప్ ఆరోపించారు. గత వారం ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని.. అలాగే రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసినందుకు ప్రతీకార సుంకాలను ప్రకటించారు.

# రోజుకు అసలు ఎన్ని అరటి పండ్లను తింటే మంచిది..?

వీటిని తింటే బరువు పెరుగుతారా..? ఏడాది పొడవునా మనకు అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. ఇవి ధర తక్కువ ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఎవరైనా సరే కొని తినవచ్చు. అరటి పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఏడాది పొడవునా మనకు అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. ఇవి ధర తక్కువ ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఎవరైనా సరే కొని తినవచ్చు. అరటి పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. అయితే అరటి పండ్లను రోజుకు ఎన్ని తినాలి అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం అరటి పండ్లను రోజుకు 1 లేదా 2 వరకు తినవచ్చు. చిన్నవి అయితే 2, పెద్దది లేదా మీడియం సైజ్ అరటి పండు అయితే ఒకటి తిన్నా సరిపోతుంది. అదే శారీరక శ్రమ లేదా వ్యాయామాం చేసేవారు రోజుకు 2 లేదా 3 అరటి పండ్లను తినవచ్చు. అరటి పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**మోతాదులోనే తినాలి..**

అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. అందువల్ల మోతాదుకు మించి అరటి పండ్లను తింటే కిడ్నీలపై భారం పడుతుంది. కనుక అరటి పండ్లను మోతాదుకు మించి తినకూడదు. అరటి పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఒక పండులో 14 గ్రాముల వరకు సహజసిద్ధమైన చక్కెర ఉంటుంది. ఒక పండును తింటే 105 క్యాలరీల శక్తి లభిస్తుంది. అరటి పండులో ఉండే ఫైబర్ వల్ల ఈ చక్కెరలు రక్తంలో నెమ్మదిగా కలుస్తాయి. కనుక షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు కూడా ఒక పండును నిర్భయంగా తినవచ్చు. కానీ మరీ అధికంగా తింటే షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే శరీరంలో క్యాలరీలు కూడా చేరుతాయి. దీంతో బరువు పెరిగే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ పండ్లను మోతాదులోనే తినాలి.



**గుండె ఆరోగ్యానికి..**

అరటి పండ్లను బెర్రీలు, యాపిల్స్, ద్రాక్ష, నారింజ, బొప్పాయి వంటి పండ్లతో ఫ్రూట్ సలాడ్‌గా చేసుకుని తింటే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ఉండే పొటాషియం కారణంగా ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. శరీరంలో రక్త సరఫరాను మెరుగు ఎనియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజుకు ఒక అరటి పండును తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అరటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. ఇవి జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# ఐపీవోకు ఇండోసోల్?

FOR SMART SUSTAINABLE ENERGY

హైదరాబాద్‌కు చెందిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, సోలార్ పీవీ మ్యాన్యుఫ్యాక్చరర్ ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించాలని చూస్తున్నది. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)%ఐపీవోకు ఇండోసోల్?హైదరాబాద్‌కు చెందిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, సోలార్ పీవీ మ్యాన్యుఫ్యాక్చరర్ ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించాలని చూస్తున్నది. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తున్న 1 గిగావాట్ లైన్ పనులు పూర్తయితే ఐపీవోకు రంగం సిద్ధం కానున్నది. ఇండోసోల్.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటీవ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద గుర్తింపును పొందినట్టు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. రెండు విడుతల్లో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలు అందుకున్నట్టు చెప్పారు

# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు..



రిసెన్సెక్స్ 166, నిఫ్టీ 75 పాయింట్లు డౌన్ దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 166.26 పాయింట్లు లేదా 0.21 శాతం పడిపోయి 80,543.99 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 261.43 పాయింట్లు దిగజారింది. నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 166, నిఫ్టీ 75 పాయింట్లు డౌనముంబై, ఆగస్టు 6 : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 166.26 పాయింట్లు లేదా 0.21 శాతం పడిపోయి 80,543.99 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 261.43 పాయింట్లు దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 75.35 పాయింట్లు లేదా 0.31 శాతం కోల్పోయి 24,574.20 వద్ద స్థిరపడింది.ఇంట్రా-డేలో 110.35 పాయింట్లు నష్టపోయింది. ఐటీ, హెల్త్‌కేర్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్య సమీక్షలో రెపోరేటు యథాతథంగానే ఉండటంతో ఆటో, రియల్టీ, బ్యాంకింగ్ షేర్ల కొనుగోళ్లకూ మదుపరులు దూరంగా ఉన్నారు. ఆఖర్లో ఆయా రంగాలకు మదుపరుల కొనుగోళ్ల మద్దతు లభించింది.

# తాజాగా దాచేద్దాం



వర్షాకాలం వచ్చిందంటే కూరగాయలు నిల్వ చేయడం చాలా కష్టం. అందులోనూ ఆకుకూరలైతే త్వరగా పాడైపోతాయి. ఆకుకూరలు పోషకాల పవర్‌హౌస్ లాంటివి. తోటకూర, పాలకూర, మెంతి, బచ్చలి, గోంగూర.. వీటిల్లో పొటాషియం, మెగ్నీషియం, సోడియం, క్యాల్షియం, ఐరన్, ప్రొటీన్లు, విటమిన్లు అధికంగా ఉంటాయి. వర్షాకాలం వచ్చిందంటే కూరగాయలు నిల్వ చేయడం చాలా కష్టం. అందులోనూ ఆకుకూరలైతే త్వరగా పాడైపోతాయి. ఆకుకూరలు పోషకాల పవర్‌హౌస్ లాంటివి. తోటకూర, పాలకూర, మెంతి, బచ్చలి, గోంగూర.. వీటిల్లో పొటాషియం, మెగ్నీషియం, సోడియం, క్యాల్షియం, ఐరన్, ప్రొటీన్లు, విటమిన్లు అధికంగా ఉంటాయి. చాలామంది వారానికి సరిపడా ఆకుకూరలు ఒకేసారి తెచ్చేస్తూ ఉంటారు. ఫ్రిజ్‌లో పెట్టినా ఇవి ఎక్కువ రోజులు తాజాగా ఉండడం కష్టమే. ఈ టిప్స్ ఫాలో అయితే, ఆకుకూరలను ఎక్కువ రోజులు స్టోర్ చేసుకోవచ్చు. అవేంటో చూద్దాం


# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?



వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

**వికారం, జీర్ణ సమస్యలకు..**

అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ వికారంగా ఉంటుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. వారు కూడా అల్లం టీని తాగవచ్చు. అల్లం టీని తాగడం వల్ల వికారంకు కారణం అయ్యే రసాయనాల ప్రభావం తగ్గుతుంది. దీంతో ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం టీని తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహార నాళం, జీర్ణాశయం, పేగుల్లో ఆహారం సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.



# అనుష్క శెట్టి 'ఘాటి'.. ట్రైలర్ వచ్చేసింది!

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన ఘాటి ట్రైలర్ చూస్తే గంజాయి నేపథ్యంలో ఈ కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. 'ఘాట్లలో గాటీలు ఉంటారు సార్' అనే డైలాగ్‌లో ట్రైలర్‌ను ప్రారంభించారు. ట్రైలర్ చూస్తే అనుష్క మరోసారి అరుంధతి తరహాలో రౌద్రంగా కనిపించింది. ట్రైలర్ చివర్లో 'సీతమ్మోరు లంక దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు గానీ' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. కాగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రటించారు. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా వచ్చేనెలలో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతమందిస్తున్నారు.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త




# నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే



బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యలయం ముందుకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం కేసులో దాదాపు నాలుగున్నర గంటలపాటు విచారణ జరుగగా.. ఈ యాప్స్‌లో ప్రమోషన్స్‌లో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ విజయ్‌ను విచారించినట్లు సమాచారం. అయితే ఈ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియా ముందుకు వచ్చి మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స మాత్రమే. గేమింగ్ యాప్‌కి, బెట్టింగ్ యాప్‌కి అసలు సంబంధమే లేదు. రెండు వేరు వేరు. గేమింగ్స్ యాప్స్ అనేవి కంప్లీట్‌గా లీగల్. సుప్రీం కోర్టుచే గుర్తించబడినవి. ఇవి టాక్స్ కడతాయి. జీఎస్టీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. దానికి సంబంధించిన ఒప్పందం వివరాలన్నీ ఈడీకి సమర్పించాను అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్‌ని ఈడీ విచారించగా, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మిలకు కూడా నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).

# 'వార్2' నుంచి పార్టీ సాంగ్ అప్‌డేట్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా ఈ సినిమాకు నిర్మిస్తుండగా.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేసిన సలామ్ అనాలి అనే పాట అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను రేపు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# నాని అభిమానులు బీ రెడీ.. సర్‌ప్రైజ్ వచ్చేస్తోంది..!

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో జోరుగా దూసుకెళ్తున్న నాని, క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూ తన రేంజ్‌ను మరింత పెంచుకుంటున్నాడు. రీసెంట్‌గా హిట్-3 తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నాని, ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్నాడు. దసరా తో మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న నాని, తర్వాత హాయ్ నాన్న తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మెప్పించాడు. ఆ వెంటనే వచ్చిన సరిపోదా శనివారం తో మరో సక్సెస్‌ను అందుకున్నాడు. ఇప్పుడు హిట్-3 తో వరుసగా నాలుగో విజయం సాధిస్తూ తన సత్తా చాటాడు. ప్రస్తుతం ప్యారడైజ్ అనే భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, నాని కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 2026 మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే లీక్ అయిన నాని లుక్‌కి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ సినిమాతో మరో హిట్ ఖాయమనే అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్ టైర్-2 హీరోలలో నాని ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచారు. బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తూ, వరుస హిట్స్‌తో తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లోనూ మిలియన్ డాలర్ క్లబ్‌ను పలుమార్లు తాకిన నాని, అక్కడ కూడా బలమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నాని సినిమాలకు "మినిమమ్ గ్యారంటీ" అనే ట్యాగ్ ఏర్పడినట్టు అయ్యింది. ఈ స్థాయికి నాని చేరినదానికి ప్రధాన కారణం అతని స్క్రిప్ట్ సెలెక్షన్. భావోద్వేగాలకు పెద్దపీట వేసే కథలు, కంటెంట్‌తో పాటు కమర్షియల్ అంశాలను కూడా సమతుల్యం చేస్తూ సినిమాలను ఎంచుకుంటున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పై అతిభారీ హైప్ క్రియేట్ అయింది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆగస్టు 8న రిలీజ్ చేస్తున్నట్లో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలియజేశారు. తుపాకుల రాజ్యంలో నాని ఎలాంటి విస్ఫోటం సృష్టించి ఆ రాజ్యానికి మకుటం లేని మహారాజుగా ఎదుగుతాడా.. అనే విధంగా ఈ కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దడం విశేషం.. ఈ చిత్రంలో రాఘవ్ జుయాల్, సోనాలీ కులకర్ణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332